


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 04 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 106 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భద్రాచలంలో విషాద ఘటన

### తలలో పెన్ను గుచ్చుకుని చిన్నారి మృతి

భద్రాద్రి కొత్తగూడెం,జూలై3((అక్షరంన్యూస్)

మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. అప్పటి వరకు తమముందు ఎంతో ఆనందంగా ఉన్న వారు హఠాత్తుగా మరణిస్తుంటారు. అలాంటి ఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. ఎంతో శ్రద్ధగా చదువుకుంటున్న ఓ చిన్నారి.. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. భద్రాచలం సుభాష్‌నగరంలో విషాదం చోటు చేసుకుంది. ఐదేళ్ల చిన్నారి ప్రాణం తీసింది పెన్ను.

➤ మిగతా 2వ పేజిలో..

# విభజన చట్టంలో విలీన మండలాలు లేవు

- కుట్రపూరితంగా బిజెపి, బిఆర్ఎస్ ఎపిలో కలిపాయి
- ఈ మండలాల కోసం బిఆర్ఎస్ ఏనాడు పోరాడలేదు
- విలీన మండలాల కోసం హరీష్ రావు దీక్ష చేయాలి
- రైతురుణమాఫీపై ప్రశ్నించే అధికారం బిఆర్ఎస్‌కు లేదు
- అధిష్టానం ఆదేశాలతో మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ నియామకం
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్,జూలై3(( (అక్షరంన్యూస్)

:ఏడు మండలాలు ఏపీలో విలీనం కావడానికి కారణం బీఆర్ఎస్సేనని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఏడు మండలాల విలీనం అంశం లేదన్నారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాతే ఏడు మండలాలు ఏపీలో కలిపారని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలన్నారు. హరీశ్ రావు ట్రైంపాస్ మాటలు బంద్ చేయాలని కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ చేసిన తప్పులు చెయ్యబోమని చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఏడు మండలాలను తిరిగి రప్పించే విషయంలో ఏనాడూ కెసిఆర్ కొట్లాడలేదని అన్నారు. ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అని వ్యాఖ్యలు చేశారు. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్సుతో ఏడు మండలాలను ఏపీలో కలిపారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ విభజన సమయంలో ఈ అంశాలను తేలేదన్నారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తానని అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. కేబినెట్ విస్తరణపై పూర్తిగా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుందన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించారు. పదిహేనేండ్లు తామే అధికారంలో ఉంటామని చెపుతున్న కేసీఆర్‌వి కల్లిబొల్లి కబుర్లే అంటూ విమర్శించారు. ఏపీలో కలిపిన ఏడు మండలాలను వెనక్కి తీసుకొచ్చిన తర్వాతే ఇతర విభజన సమస్యలపై ముందుకెళ్లాలని..దిగువ సీలేరు ప్రాజెక్టు తెలంగాణకు దక్కేలా చూడాలిని హరీశ్ రావు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. పుట్టింది బతకడానికి... చావడానికి కాదని అన్నారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దర్యాప్తు కొనసాగుతోందన్నారు.భూ వివాదం కారణంగా

➤ మిగతా 2వ పేజిలో..

## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు



- మనీష్ సిసోడియాకు కూడా అదే వర్తింపు
- 25 వరకు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు

న్యూఢిల్లీ,జూలై3 (అక్షరంన్యూస్)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో జులై 25వ తేదీ వరకు కవిత, మనీష్ సిసోడియా కస్టడీ పొడిగిస్తున్నట్లు రౌస్ అవెన్యూ కోర్టు వెల్లడించింది. ఈడీ కేసులో బుధవారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జ్యుడిషిల్ కస్టడీ ముగిసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవిత, మనీష్ సిసోడియాను కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. తదుపరి విచారణ జూలై 25వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జ్యుడిషియల్ కస్టడీలో భాగంగా గత మూడు నెలల నుంచి కవిత తీహార్ జైల్లో ఉంటున్నారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు రెండు రోజుల క్రితం తిరస్కరించిన సంగతి తెలిసిందే. సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో ఊరట ఇవ్వాలని, బెయిల్ మంజూరు చేయాలని కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను న్యాయస్థానం తిరస్కరించింది. సీబీఐ, ఈడీ వాదనలతో న్యాయస్థానం ఏకీభవిస్తూ బెయిల్‌ను ఇవ్వలేమని చెప్పింది. హైకోర్టు బెయిల్ తిరస్కరించిన నేపథ్యంలో కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నది.ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో అరెస్టయి తిహాడ్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ దొరుకుతుందన్న ఆశలు అడియాసలుగానే మారుతున్నాయి. అయితే కవిత.. ఈడీ, సీబీఐ కేసులకు సంబంధించి ఆమె పెట్టుకున్న బెయిల్ పిటిషన్లను ఈ నెల 1న ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మహిళ అనే కారణంతో కవితపై సానుభూతి చూపలేమని కోర్టు స్పష్టం చేసింది. ఒక విద్యావంతురాలిగా పలుకుబడి

➤ మిగతా 2వ పేజిలో..



## రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదు

### మండల పరిషత్ వీడ్కోలులో మంత్రి పొన్నం

సిద్ధిపేట,జూలై3( (అక్షరంన్యూస్)

రాజకీయాల్లో ప్రజా జీవితంలో ఏది శాశ్వతం కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల

➤ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

- పగాప్రతీకారాలతో విపక్షాలపై కేసులు
- మల్లీ కెసిఆర్ వస్తేనే ప్రజలకు విముక్తి
- దుబ్బాకలో స్థానిక ప్రతినిధుల సన్మానంలో హరీష్ రావు

మెదక్,జూలై3( (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేశారు.. ప్రతీకారం, పగమీద దృష్టి పెట్టారని కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని

➤ మిగతా 2వ పేజిలో..

## ఉప్పాడ తీరం కోతలపై అధ్యయనం

- నిపుణుల సలహా మేరకు చర్యలు
- ఉప్పాడ తీరాన్ని పరిశీలించిన పవన్ కళ్యాణ్
- కారణాలను అధికారులతో చర్చించిన డిప్యూటి సిఎం
- ఉప్పాడకు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు ఘనంగా స్వాగతం



కాకినాడ,జూలై3 (అక్షరంన్యూస్)

ఉప్పాడ తీరం భారీగా కోతకు గురవుతోంది. గత ఏడాదిన్నర కాలంగా ఏకంగా ఎకరం మేర భూభాగం సముద్రంలో కలిసిపోయింది.

➤ మిగతా 2వ పేజిలో..

## నీట్‌ను తొలించడం మంచిదే

### తమిళ అసెంబ్లీ తీర్మానాన్ని స్వాగతించిన విజయ్



చెన్నై,జూలై3 ( (అక్షరంన్యూస్)

నీట్‌ను రద్దు చేయడంతో పాటు, నీట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తమిళనాడు అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని నటుడు తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ స్వాగతించారు. నీట్ అవసరం లేదని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా వైద్య సీట్ల భర్తీ కోసం నిర్వహించే నీట్‌యూజీ-2024 పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. అదే సమయంలో పేపర్ లీక్ ఘటనలు వెలుగులోకి రావడం దుమారం రేపింది. దీనిపై చర్చ జరపాలని పార్లమెంట్‌లో విపక్షాలు పట్టుబడు తున్నాయి. ఈ పరిణామాల మధ్య ప్రముఖ నటుడు, 'తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ తొలిసారి స్పందించారు. నీట్ పరీక్షపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు. అది ఈ దేశానికి అవసరం లేదు. నీట్ నుంచి మినహాయింపు ఒక్కటే పరిష్కారం. ఆ పరీక్షకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నాను. తమిళనాడు ప్రజల భావోద్వేగాలను గౌరవించాలని కేంద్రాన్ని కోరుతున్నాను. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు తీసుకురావాలి. తాత్కాలిక పరిష్కారంగా రాజ్యాంగాన్ని సవరించి 'ప్రత్యేక ఉమ్మడి జాబితా'ను తయారుచేయాలి. దానికింద విద్య, ఆరోగ్యాన్ని చేర్చాలని సూచించారు.ఇటీవల తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించింది.

# ఓటమితో దిష్టి తీసినట్లు అయ్యింది

- జిమ్మిక్కులతో ప్రజలను క్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్
- కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేసామన్న బాధలో ప్రజలు
- భారాసను తిరిగి గెలిపించాలన్న కోరుకుంటున్న తెలంగాణ
- త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయి
- పలు జిల్లాల నేతల సమావేశంలో కెసిఆర్



గజ్వేల్,జూలై3( (అక్షరంన్యూస్)

భారాస విజయ ప్రస్థానంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమితో దిష్టి తీసినట్లైందని మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లా నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేశామనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. భారాసను తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని, ఆ విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణ కూడగట్టాలని పార్టీ శ్రేణులకు

➤ మిగతా 2వ పేజిలో..

# ఓటమితో దిష్టి తీసినట్లు అయ్యింది

➢ మొదటి పేజి తరువాయి

పిలుపునిచ్చారు. తనను కలిసేందుకు ముందస్తు సమాచారంతో మాత్రమే రావాలని సూచించారు. వారానికి రెండు నియోజకవర్గాల పేర్లు చెబుతానని, చెప్పిన వాళ్లు మాత్రమే వస్తే వారితో మనస్ఫూర్తిగా మాట్లాడతానని తెలిపారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాధలు లేవని.. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే కాదని, ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అటునుంచి పదేండ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కున్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణను అష్ట దిగ్బంధనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు.. వాళ్లు రాసిందే రాత గీసిందే గీతగా నడిచేదని గుర్తుచేశారు. అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, తెలంగాణ వ్యతిరేకతకు, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబు నాయుడును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. అలాంటి సమైక్యవాద కుటిల వ్యవస్థలనే బద్దలుకొట్టి



తెలంగాణను సాధించి.. కలబడి నిలబడిన తెలంగాణ సమాజం, భవిష్యత్తులో ఎలాంటి ప్రతిబంధక పరిస్థితులనైనా అధిగమిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని కార్యకర్తల జై తెలంగాణ నినాదాల నడుమ కేసీఆర్ ప్రకటించారు.

శత్రువుల ప్రత్యర్థుల కుటిల యత్నాలను అధిగమిస్తూ అప్రతిహతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో నిన్నటి ఓటమితో దిష్టి తీసినట్టయిందని, తిరిగి పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణను

కూడగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన అలవిగాని హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని నాలుక కరుసుకుంటున్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో మున్నెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేండ్లపాటు సంక్షేమం అభివృద్ధిని అందిస్తూ అన్ని తీర్లా అండగా నిలబడ్డ బీఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు త్వరలోనే రానున్నాయని స్పష్టం చేశారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే 50 ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ, ఈ నేపథ్యంలో ప్రజలు అనతికాలంలోనే కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని సోదాహరణలతో కేసీఆర్ వివరించారు. 'మరికొద్ది రోజుల్లోనే టార్చ్‌లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని' కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, అప్పుడిదాక ఓపికతో ప్రజా సమస్యలపైన పోరాడుతూ వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తక్కెళ్ల పల్లి రవీందర్ రావు, కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీతా రెడ్డి, నలమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, బూడిద భిక్షమయ్య గౌడ్, కంచర్ల కృష్ణారెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పాడ తీరం కోతలపై అధ్యయనం

➢ మొదటి పేజి తరువాయి

తీరం తీవ్రంగా ధ్వంసమైంది. ఈ కోతను ఆపేందుకు చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ ఇప్పటికే చెప్పారు. చెన్నై నుంచి వచ్చే నిపుణుల బృందం ఉప్పాడ తీరాన్ని పరిశీలించి దాన్ని రక్షణకు అవసరమైన చర్యలు సూచిస్తుందని, తదనుగుణంగా తీర సంరక్షణ చేపడతామని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మూడో రోజు కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. వాకతిప్ప ఫిషింగ్ హార్బర్, సూరప్ప తాగునీటి చెరువుతో పాటు ఉప్పాడలో కోతకు గురైన తీరప్రాంతాన్ని పవన్ బుధవారం పరిశీలించారు. తీర ప్రాంతం కోతకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో ఆయన చర్చించారు. అంతకు ముందు స్థానిక నేతలు, జనసేన కార్యకర్తలు డిప్యూటీ సీఎంకు ఘనస్వాగతం పలికారు. పలువురు ఆయన వాహనంపై పూలు చల్లి అభిమానం చాటారు.

ఉప్పాడ తీరంలో ఏడాదిన్నర కాలంగా ఎకరం భూభాగం సముద్రపు కోతలో కలిసిపోయిందని. ఇలా ధ్వంసం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కేరళలో అధ్యయనం చేసిన తర్వాత కోనసీమలో కొబ్బరి ఉత్పత్తులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల సాయంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సైన్సు అండ్ టెక్నాలజీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే నన్నయ్య యూనివర్సిటీలో ఉన్న రీసెర్చ్ స్కాలర్లను తీసుకెళ్లి ఉప్పాడ తీర సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేస్తామని చెప్పారు. కేంద్రం ఇస్తున్న జలజీవన్ మిషన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకుని అన్ని గ్రామాలకు రక్షిత తాగునీరందిస్తామని చెప్పారు. జనావాసాల్లో ఉన్న తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి తూర్పు గోదా వరి జిల్లాలో ఏడాదికి వెయ్యి కోట్ల ఇసుక వ్యాపారం జరిగిందని ఐదేళ్లలో రూ.5 వేల కోట్ల రాబడి వచ్చినా జగన్ ప్రభుత్వం మాత్రం పంచాయతీల నిధులకు గండి కొట్టిందన్నారు. గనుల సీనరేజీ నిధులు సైతం ఇవ్వ కుండా దారి మళ్లించారని వీటన్నింటిపై అధికారులను నివేదిక కోరినట్టు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చెప్పారు. తమ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వుకుని పంచాయతీలకు చిల్లిగవ్వ కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పరిస్థితిని మార్చి ఉమ్మడి జిల్లాలో అన్ని పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కలిగేలా చేస్తామన్నారు. కాకినాడకు అతి సమీపంలో ఉన్న కోరంగి మడ అడవులను గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాల పేరుతో ధ్వంసం చేసిందని, వేల టన్నుల కంకరతో మడ భూములను చదునుచేసిందని, దీనివల్ల మడ అడవుల్లో ఉండే జీవరాశులు మనుగడ కోల్పోయే ప్రమాదం వాటిల్లిందన్నారు. తిరిగి మడ అడవుల అభివృద్ధికి చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. కోరంగిలో ఎకో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న హోప్ ఐలాండ్‌ను సంరక్షిస్తామని, అక్కడున్న జీవులను కాపాడేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. పవన్ కల్యాణ్ మూడవ రోజు పర్యటనలో ఆసక్తికరమైన పరిణామం జరిగింది. ఉప్పాడలో కోతకు గురవుతున్న సముద్ర తీరాన్ని పరిశీలించేందుకు వెళ్తున్న కాన్వాయ్ ఒకచోట అకస్మాత్తుగా ఆగింది. అనూహ్యంగా పవన్ కల్యాణ్ కూడా కిందకు దిగడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఆసక్తికరమైన ఈ ఘటనకు ఒక చిన్నోడు కారణమయ్యాడు. అటుగా పవన్ కల్యాణ్ కాన్వాయ్ వెళ్తుండగా.. తన ఇంటి ముందు నిలుచొని ఆ బాలుడు ఉత్సాహంతో జనసేన జెండాను ఊపుతూ కనిపించాడు. బుడ్డోడిని గమనించిన డిప్యూటీ సీఎం వెంటనే కాన్వాయ్‌ని ఆపించారు. కారు దిగి బాలుడిని ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని కాసేపు ముచ్చటించారు. స్థానికులు ఈ దృశ్యాన్ని తమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించారు. దీంతో స్థానికులు అందరూ ఆశ్చర్యపోయారు. పవన్ చాలా సింప్లిసిటీని ప్రదర్శించారని, చాలా ఆశ్చర్యంగా ఆనందంగా ఉందని చెబుతున్నారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఉప్పాడ వెళ్లే దారిలో ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.

# రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

➢ మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలల్లోనే పల్లెలు మురికి కూపాలుగా మారాయి. ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదు. ఏడు నెలల నుంచి పారిశుధ్య కార్మికులకు జీతాలు లేవు. నిధులు లేక గ్రామపంచాయతీలు ఆగమాగం అవుతున్నాయి. స్కూళ్లల్లో మిడ్ డే మీల్స్ కార్మికులకు జీతాలు లేవు. కరెంట్ బిల్లు కట్టలేదని ఓ స్కూల్‌కు కరెంట్ చేశారు. పాలనను గాలికి వదిలేశారు. ఎక్కడా చూసిన ఆత్మహత్యలు, హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుబంధుకు దిక్కు లేదు.. ఖమ్మం జిల్లాలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో మరో రైతు పురుగుల మందు తాగేందుకు యత్నించాడు. పరిపాలను గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడం పనిగా పెట్టుకున్నారు. శాంతి భద్రతలు ఆగమయ్యాయి. రైతుబంధుకు దిక్కు లేదు. జులై వచ్చినా ఒక్క రూపాయి ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జూన్ నెలలోనే రైతుబంధు ఇచ్చేవాళ్లం. రైతుబంధు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికి చాలా చోట్ల వరి నాట్లు పడలేదు. కేవలం మూడు శాతం మాత్రమే వరి నాట్లు పడ్డాయని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ 200 పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి ఇచ్చిండు. కాంగ్రెసోళ్లు పెన్షన్ల కింద రూ. నాలుగు వేలు ఇస్తమన్నరు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇంటికి రెండు పెన్షన్లు అన్నారు అతీగతీ లేదు. మే, జూన్ నెల పెన్షన్లు బాకీ పడ్డారు. ఏప్రిల్ నెల పెన్షన్ జూన్ 25కు ఇచ్చారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఏడు నెలల నుంచి రావట్లేదు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ బంద్ అయ్యాయి. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు రో÷-లడెక్కారు. ఎవర్నీ ఉద్దరించారు మీరు. పరిపాలనను గాలికి వదిలేశారు.. కేవలం ప్రతీకారం, పగ మీద దృష్టి పెట్టారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రజలు ఊరుకోరు.. ఎన్నికలు రాక తప్పదు.. మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకుంటారు. అందరూ ధైర్యంగా ఉండండి. తప్పకుండా అందరికీ భవిష్యత్ ఉంటది. కార్యకర్తలు అధైర్యపడొద్దు మనకు మంచి రోజులు వస్తాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా వస్తది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# విభజన చట్టంలో విలీన మండలాలు లేవు

➢ మొదటి పేజి తరువాయి

ఆత్మహత్య చేసుకున్న రైతుకు న్యాయం చేస్తామని చెప్పారు. రైతు ఆత్మహత్యకు కారణమైన ఎవర్నీ వదిలిపెట్టబోమన్నారు. ఆత్మహత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. హరీష్ రావు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ తప్పిదాలు ఆయన్ని వెంటాడుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ డ్రామాలు ఆపాలన్నారు. త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. గత సర్కార్ లక్ష కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీపై మాటతప్పేది లేదన్నారు. తాము ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసాపై కూడా కసరత్తు జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు కట్టిన ప్రతీ పైసా రాష్ట్రాభివృద్ధికే ఉపయోగిస్తామన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేసిన భారాస నేతలు మమ్మల్ని రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉంది. రైతు భరోసా మొత్తంతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రజలు కట్టిన పన్నులు ఎక్కడా వృథాగా పోకూడదనే ప్రతి పైసా జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నాం. రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీలో మా సొంత నిర్ణయాలు ఉండవు. అన్ని జిల్లాల్లో ప్రజలందరితో చర్చించిన తర్వాత ఓ నివేదిక తయారు చేస్తాం. దానిపై అసెంబ్లీలో చర్చ పెట్టిన తర్వాత విధివిధానాల ఖరారు ఉంటుంది. సంపద సృష్టించి

ప్రజలకు పంచాలన్నదే మా ఆలోచన. రైతులు, పన్ను చెల్లింపుదారులు, మీడియా మిత్రులతో మాట్లాడి దీనిపై నిర్ణయం తీసుకుంటాం అని భట్టి తెలిపారు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై సర్వాత్ర ఆసక్తి నెలకొంది. ఈనెల 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. అయితే గురుశిష్యులు భేటీ కాబోతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురుశిష్యులు కాదని.. సహచరులని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని రేవంత్ చాలాసార్లు చెప్పారన్నారు. చంద్రబాబు ఏపీ సీఎం, రేవంత్ తెలంగాణ సీఎం అని తేల్చిచెప్పారు. చంద్రబాబు, రేవంత్ గురుశిష్యులు అనే వారివి అవగాహనలేని మాటలని కొట్టిపారేశారు. పదేండ్ల పెండింగ్ సమస్యలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

➢ మొదటి పేజి తరువాయి

కలిగిన మహిళగా ఆమె చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన విషయాన్ని గుర్తుంచుకోవాలని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. కాబట్టి ఈ కేసులో కవిత పాత్రతో పాటు ఆమెకు వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాల ఆధారంగా ఆమెకు బెయిల్ ఇవ్వాలా.. వద్దా? అనే నిర్ణయముంటుందని వెల్లడించింది. ఈడీ సేకరించిన సాక్ష్యాలను బట్టి ఢిల్లీలో కొత్త మద్యం విధానం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కవిత కూడా ఒకరని..ఈ కేసులో మరికొందరు నిందితులు కూడా ఆమె తరఫునే పనిచేశారని తేలిందని హైకోర్టు పేర్కొంది. ఫలితంగా ఆమెను ఓ నిస్సహాయ మహిళగా భావించలేమని కోర్టు స్పష్టం చేస్తూ ఆమె బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది.

## భద్రాచలంలో విషాద ఘటన

➢ మొదటి పేజి తరువాయి

చిన్నారి రియాన్షిక తలలో పెన్ను గుచ్చుకోవడంతో దుర్మరణం చెందింది. మంచంపై కూర్చొని రాసుకుంటున్న సమయంలో పాప ప్రమాదవశాత్తు కిందపడింది. ఈ క్రమంలో అక్కడే ఉన్న ఓ పెన్ను చిన్నారి కణితి వద్ద తలలో దిగింది. దీన్ని గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే పాపను భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. అయితే రియాన్షిక పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు ఖమ్మంకు తరలించారు. అయితే చికిత్స జరుగుతుండగా చిన్నారి కన్నుమూసింది. పాప రియాన్షిక అకాల మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కళ్ల ముందు ఆడుతూ తిరిగిన తమ చిన్నారి ఇక లేదని తెలిసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు

## రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదు

➢ మొదటి పేజి తరువాయి

పరిషత్ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్. 5 సంవత్సరాలు ఎంపిటిసి గా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చారని చెప్పారు. మళ్లీ అందరూ ప్రజా ప్రతినిధులుగా రావాలని కోరుకుంటున్నానని అన్నారు. దేశం మొత్తం స్థానిక సంస్థలకు సంబంధించిన హక్కులు, బాధ్యతలు హరింపబడ్డాయని తెలిపారు. పనుల కోసమో, నిధుల కోసమే గవర్నర్ ని కూడా కలిసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎందుకు ఇలా జరిగిందనే మననం చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో మనం పని చేసిన దానికి అది నిదర్శనంగా ఉంటుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే మీకు గౌరవం దక్కేలా తన పని తీరు ఉంటుందని తెలిపారు. ఎండాకాలంలో ఎక్కడ నీటి సమస్య ఉండొద్దని మూడున్నర కోట్లు శాంక్షన్ అయ్యేలా చేశానని చెప్పారు. 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎంపీపీ, ఎంపీటీసీలకు అభినందనలని వారు మళ్ళీ రాజకీయంగా మరింతగా ఎదగాలని కోరుకుంటున్నానని చెప్పారు మంత్రి పొన్నం.

## మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

### వనమహోత్సవంలో మంతులు కొండా సురేఖ,పొంగులేటి

(హైదరాబాద్,జూలై3(( (అక్షరంన్యూస్)

కాలుష్యం నివారణకు మొక్కలను పెంచటమే మార్గమని అటవీపర్యావరణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి వన మహోత్సవ కార్యక్రమంలో కొండా సురేఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కొండా సురేఖ మాట్లాడుతూ.. గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవుల నుండి కోతులు ఊర్లలోకి రాకుండా ఫారెస్ట్ అధికారులు చూసుకోవాలన్నారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు. సత్తుపల్లి అదర్శవంతగా ఉండాలన్నారు. కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యన్ని చెరుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో వృక్షాలను పెంచి,కాలుష్య నివారణ చెపడతాని కొరుకుంటున్నామన్నారు.

# పదవికే విరమణ.. ప్రజా సేవకు కాదు...

**ఎంపీపీ ఓలం చంద్రమోహన్...**




మహబూబాబాద్/కేసముద్రం/జులై 3/అక్షరం న్యూస్:-

పదవికే విరమణ కాని.. ప్రజల సేవకు కాదని కేసముద్రం ఎంపీపీ వోలం చంద్రమోహన్ అన్నారు.బుధవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో పర్యవేక్షకులు సత్య ప్రకాష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఎంపీపీ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు.2019 లో జరిగిన ఎంపిటిసి ల ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులకు నేటితో వారి పదవీ కాలం ముగుస్తున్నందున వారికి మండల పరిషత్ వారు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి వారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ..తన పదవికి సహకరించిన కేసముద్రం ప్రజలకు,మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ కి,ఎంపిటిసి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు.పదవికి మాత్రమే విరమణ చేస్తున్నామని కానీ ప్రజాసేవకు కాదన్నారు.అభివృద్ధి కొరకు అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి అందరికంటే ముందుంటానన్నారు.తమకున్న కొన్ని నిధులని రాజకీయాలకు అతీతంగా సమానంగా అభివృద్ధి చేశామని ఎంపీపీ తెలిపారు.వున్నదంట్లో పనులు చేయటానికి తమకు సహకరించిన ప్రతి అధికారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎవరినైనా వృత్తి రీత్యా కానీ ప్రవృత్తి రీత్యా కానీ నొప్పించి ఉంటే మీ సోదరుడిగా భావించి అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.అనంతరం పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడం అదృష్టమని తమ పదవీ కాలంలో చేసిన పలు అభివృద్ధి పనులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ప్రజలు ప్రజాక్షేత్రంలో మరల అవకాశం కల్పించినట్లయితే ప్రజా సేవ చేయడానికి తామెప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి శ్రీనాథ్ రెడ్డి,ఎంపీటీ సీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న,ఎంపీడీఓ రవికుమార్,ఏపిఓ ప్రసాద్,ఏపి ఎం రాజీర్,మండల పరిషత్ సిబ్బంది,ఎంపిటిసిలు,కార్యదర్శులు పాల్గొన్నారు....

# మైనింగ్ మెషినరీలో కొత్త టెక్నాలజీలపై కోల్ ఇండియా వర్క్ షాప్

**భవిష్యత్తులో బొగ్గు ప్రాథమిక ఇంధన వనరులుగా మిగిలిపోతుంది ..... కోల్ ఇండియా సి ఎం డి**



జ్యోతి నగర్ జులై 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కోల్‌కతాలోని తన కార్పొరేట్ కార్యాలయంలో కోల్ ఇండియా "న్యూ టెక్నాలజీస్ ఇన్ మైనింగ్ మెషినరీ" అనే అంశంపై సెమినార్‌ను మంగళవారం నిర్వహించింది. కోల్ ఇండియా చైర్మన్ పీఎం ప్రసాద్ వర్క్ షాప్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, "భవిష్యత్తులో భారతదేశంలో బొగ్గు ప్రాథమిక ఇంధన వనరుగా మిగిలిపోతుందని, అయితే, పర్యావరణ సుస్థిరతను కాపాడుకోవడంలో అత్యంత శ్రద్ధతో ఉత్పాదకతను పెంచడానికి అన్ని చర్యలు తీసుకోవడం అత్యవసరం" అని అన్నారు.రాబోయే 2-3 సంవత్సరాలలో కాబోయే సాంకేతిక మార్పును పంచుకోవాలని మరియు కోల్ ఇండియాలో అమలుకు గల అవకాశాలను అన్వేషించాలని డైరెక్టర్ (టెక్నికల్) డాక్టర్ బి. వీరా రెడ్డి పాల్గొనేవారిని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్ రంజన్, డైరెక్టర, దేబాశిష్ నందా, డైరెక్టర్ బిజినెస్ డెవలప్‌మెంట్ మరియు బ్రజేష్ కుమార్ త్రిపాఠి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌తో పాటు సీనియర్ అధికారులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.

# పశువైద్య విశ్వవిద్యాలయంలో దక్షిణ ప్రాంతీయ పశు పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 03/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ లోని పివి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పశువైద్య కళాశాల దక్షిణ ప్రాంతీయ పశు పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్తలు పశుసంవర్ధక శాఖ అధికారులు, పశుగణాభివృద్ధి సంస్థ అధికారులు, రైతులు సంయుక్తంగా పాల్గొని క్షేత్రస్థాయిలో రైతు సమస్యలపై కులంకుశంగా చర్చించారు. ఈ సదస్సులో పాల్గొన్న సభ్యులు మూడు ఉపకార్యవర్గాలుగా ఏర్పడ్డారు. పాడి పరిశ్రమ, గొర్రెలు, మేకల పెంపకం, కోళ్లు, చేపల పెంపకంలో ఉన్న క్షేత్రస్థాయి సమస్యలు, వాటి పరిష్కార మార్గాల గురించి చర్చించారు. అనంతరం ప్లీనరీ సమావేశంలో శాస్త్రవేత్తలు, ఉప కార్యవర్గ అధిపతులు పాల్గొని క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో కార్యాచరణ రూపొందించారు.ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ సీఈవో డాక్టర్ మల్లేశ్వరి, అధ్యక్షులుగా విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఏకాంబరం, విస్తరణ సంచాలకులు డాక్టర్ మహేందర్, డీన్ డాక్టర్ రఘునందన్, రిజిస్ట్రార్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్, పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయ్ కుమార్, ఈ సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ సిహెచ్ సత్యనారాయణ, విశ్వవిద్యాలయ శాఖ అధిపతులు, శాస్త్రవేత్తలు, పశుసంవర్ధక శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంది









- **బుద్ధిమాంద్యం ఉన్న పిల్లలను గుర్తించి 21 రకాల వైద్యం అందించేందుకు కృషి చేయాలి.**
- **జిల్లా కేంద్రంలో శివ రెడ్డి పెట్, ఎన్నెపల్లి అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ.**

వికారాబాద్, జులై 03,అక్షరం న్యూస్ :

వికారాబాద్క జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం, పూర్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నపిల్లలకు బోధించే పాఠ్య ప్రణాళిక, ఆటపాటలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసిబుధవారం ప్రత్యేక కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడిలలో గతంలో మాదిరిగా కాకుండా పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పిల్లలకు ఆటలు, పాటలతో పాటు ప్రాథమిక విద్యగా బోధనలు గావించాలన్నారు. షామ్ (అతి తీవ్ర లోప పోషణ) ,మామ్ (తీవ్ర లోప పోషణ) పిల్లలను గుర్తించి వారికి కావలసిన పౌష్టిక ఆహారంతో పాటు, బాలామృతాన్ని పిల్లలకు కచ్చితంగా ఇచ్చే విధంగా చూడాలన్నారు. గ్రామాల వారిగా ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎం లతో పాటు, రాష్ట్రీయ బాల స్వాత్యా బృందాలతో కలిసి అంగవైకల్యం, బుద్ధి మాంద్యం పిల్లలను గుర్తించి 21 రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆమె తెలిపారు. జిల్లాలో 1079 మంది అంగవైకల్యం గలవారుగా నమోదు చేసుకోవడం జరిగిందని, నెల రోజులలోపు సదరం క్యాంప్ లను నిర్వహించి, గుర్తింపు కార్డులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగవైకల్యంతో కూడుకున్న వ్యక్తులకు ఖాళీలను గుర్తించి రిజర్వేషన్ల ప్రాతిపదికన అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె తెలిపారు. బుద్ధి మాంద్యం, బదిరుల సౌకర్యార్థ నిమిత్తం మండల కేంద్రాల్లో భవిత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు,, ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా బుద్ధి మాంద్యం పిల్లలకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణతోపాటు పునరావాసాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి, శివ రెడ్డి పేటలోని అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక కార్యదర్శి ఆకస్మిక తనిఖీ గావించారు. ఈ సందర్భంగా పిల్లలకు అభ్యసిస్తున్న పాఠ్యాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిఎం హెచ్ఓ పల్వాన్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ డిడబ్ల్యుఓ వెంకటేశ్వరమ్మ లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 03/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. వట్టినాగులపల్లికి చెందిన దాసరి శ్రీనివాస్ ఆరోగ్య సమస్యతో బాధపడుతుండటంతో ఉపాధ్యక్షుడు బక్కని సాయి సహకారంతో ఎమ్మెల్యేను కలిసి సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందించాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండి వారికి తన వంతుగా సహకారిస్తానన్నారు. శ్రీనివాస్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చూస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్మశానవాటికల అభివృద్ధికి కృషి : మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 03/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని స్మశానవాటికలను దశలవారిగా అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల ముదిరాజుల స్మశాన వాటికలో బోర్ పనులను మున్సిపల్ చైర్మెన్ ప్రారంభించారు. సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. స్మశానవాటికకు వచ్చే వారు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బోర్ పనులను ప్రారంబించినట్లు వివరించారు. మున్సిపాలిటీలో ఇతర స్మశానవాటికలను సైతం అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గండయ్య, నరసింహ, వీరయ్య, సత్తయ్య, లక్ష్మణ్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం : డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 03/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను కల్పించడం జరుగుతుందని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ఎర్రకుంట కట్ట కాంపౌండ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఉన్నాయా లేవా అని పరిశీలిస్తున్నామన్నారు. కార్పోరేషన్‌లోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధి చేస్తున్నామని డిప్యూటీమేయర్ వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షాపురం టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లైన్ మెన్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 03(అక్షరం న్యూస్):

కాంగ్రెస్ అధినేత, ఎంపీ రాహుల్ గాంధీ పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టాడని విద్యుత్ ఉద్యోగి పై ములుకనూరు పోలీస్ స్టేషన్ లో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ పిర్యాదు చేసారు. బుధవారం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యుత్ ఉద్యోగి అందె శ్రీనివాస్ అనే వ్యక్తి, రాహుల్ గాంధీ ని కించపరిచే విధంగా వాట్సప్ స్టేటస్ లో రాహుల్ గాంధీ ఫోటో పై చెప్పు గుర్తు పెట్టడంతో పాటు, అనుచిత వ్యాఖ్యలు చేశాడని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వాట్సాప్ స్టేటస్ పెట్టిన శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## గోదావరిఖని చౌరస్తాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టీబి జీకే ఎస్



జ్యోతి నగర్ జులై 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కాంగ్రెస్, బిజెపి పార్టీలు పెట్టుబడిదారులతో కుమ్మక్కై బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడానికి వేగంగా పనిచేస్తున్నారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరా17ల రాజిరెడ్డి ఆరోపించారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణను కాంగ్రెస్ పార్టీ ప్రారంభిస్తే మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం సంపన్న వర్గాలకు కారు చౌకగా ఖనజ సంపద వెలికి తీసే చట్టాలను రూపొందించిందని ఆయన వెల్లడించారు. తెలంగాణలోని బొగ్గునిక్షేపాలను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే తవ్వి తీయాలని డిమాండ్ చేశారు. కా ఇతర ఏ ప్రైవేట్ వ్యక్తులకు బొగ్గు గనులను కేటాయించిన అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ప్రజలకు ఉపాధినిచ్చే సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి కార్మిక సంఘాలు, ప్రజలు, రాజకీయ పార్టీలు తమ విభేదాలను మరిచి ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, రాష్ట్ర నాయకులు వివిధ గనుల టీబిజికే ఎస్ కార్యదర్శులు పోలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, మోదుంపల్లి రాజేశం, బొగ్గుల సాయి, కళాధర్ రెడ్డి, ఉప్పులేటి తిరుపతి, పల్లె సురేందర్, పులిపాక శంకర్, జనగామ మల్లేష్, పెండ్రి వెంకటరెడ్డి, వాసర్ల జోసఫ్, గడ్డి శ్రీనివాస్, రోడ్డ సంపత్, ప్రదీప్, పర్లపల్లి అభిషేక్, గరిమల మహేందర్ తో పాటు వందమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన నోకియా జర్మనీ బృందం



జ్యోతి నగర్ జులై 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సచివాలయంలో తెలంగాణా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో నోకియా జర్మనీ ప్రతినిధి బృందం మర్యాదపూర్వక భేటీ బుధవారం జరిగింది ఈఈ భేటీలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లారెడ్డి ఎమ్మేల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు

5జి నెట్వర్క్ ని మరింత అభివృధి చేసి పూర్తిగా అన్నీ రంగాలకు అందించాలని కంపెనీ ప్రతినిధులను శ్రీధర్ బాబు కోరారు.విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన విద్య అందించాలనే సంకల్పంతో క్వాడ్ జెన్ కంపెనీ వాళ్ళతో కలిసి ప్రతి పాఠశాలలో ఐ డబ్ల్యూ బి ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.విద్యార్థులకు 20వేల లోపు ల్యాప్ టాప్స్ అందించే బృహత్తారమైన కార్యక్రమం చేపడుతున్నామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.ఈ భేటీలో నోకియా గ్లోబల్ హెడ్ మార్టిన్, సేల్స్ హెడ్ మ్యాన్క్, గ్లోబల్ డైరెక్టర్ వెంకట్, పద్మజ, రాజేష్, సీఎస్ రావ్ పాల్గొన్నారు..

## ఎంపీపీ ఎస్ వికారాబాద్ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు వీరేశం

- విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్
- ముఖ్యఅతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ విజయలక్ష్మి






అక్షరం న్యూస్, వికారాబాద్, జులై 03:

గత ఆరు సంవత్సరాలుగా వికారాబాద్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించి ఇప్పుడు వేరే గ్రామానికి ప్రధానోపాధ్యాయుడిగా ప్రమోషన్ పై వెళుతున్న తుప్పలి ఆనంద్ కుమార్ సార్ కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి పంపించడం జరిగిందని వికారాబాద్ ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు వీరేశం పేర్కొన్నారు. పదోన్నతులు బదిలీలలో వికారాబాద్ పాఠశాల నుండి వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రీన్ మ్యాట్ పరిచి మంగళహారతులతో ఘనంగా వీడ్కోలు పలికిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం , ముఖ్య అతిథులు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ ,విజయలక్ష్మి , పదోన్నతి పొందిన తుప్పలి ఆనంద్ కుమార్ ప్రధానోపాధ్యాయుడుగా ప్రమోషన్పై వెళ్లడం జరిగింది, నసీం సుల్తానా , సోషల్ అసిస్టెంట్ , పద్మ మేడం శ్రీనివాస్ రెడ్డి సరస్వతి మేడం , అదేవిధంగా నూతనంగా బదిలీల పైపాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు సువాసిని అనురాధ , రమాదేవి , రాములు ఈ కార్యక్రమంలో . కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సాగు భూములకు మాత్రమే రైతు భరోసా వర్తింపచేయాలి...







- రాళ్లు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు పెట్టుబడి సహాయం ఇవ్వొద్దన్న రైతులు...
- పది ఎకరాల లోపు వారికీ మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి...
- రైతు భరోసా పథకం పై ప్రజాభిప్రాయ సేకరణ...
- సలహాలు, సూచనల, అభిప్రాయాలు వ్యక్తపరిచిన రైతులు...
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం...
- కోరం కనకయ్య ఇల్లందు ఎమ్మెల్యే...

మహబూబాబాద్ /గార్ల /జులై 3/అక్షరం న్యూస్...

గత తెలంగాణ ప్రభుత్వం రైతుభరోసా పథకం అమలుపై మండల సొసైటీలో ప్రత్యేకమైన జనరల్ బాడీ సమావేశమును సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు హాజరైనారు. ఈ కార్యక్రమంలో సొసైటీ రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ సన్న కారు రైతులు ఐదు ఎకరాల్లోపు కొంతమంది రైతులు, 10 ఎకరాలు లోపు వ్యవసాయం సాగు చేసే రైతులకు వ్యవసాయం చేసే భూములకి రైతులను గుర్తించి రైతుబంధు ఇవ్వాలని సూచించారు. బయ్యారం మండలం లో గిరిజనేతర రైతులు 50 సంవత్సరాల నుండి తమ సొంత భూములను సాగు చేసుకుంటున్నా పట్టాలకు నోచుకోలేదని వారికి పట్టాలు ఇవ్వాలని సొసైటీలో గతంలో లోన్ తీసుకున్న వారు మండల తాసిల్దార్ అనుమతితో సాగు రైతులకు రుణమాఫీ వర్తింపచేయాలని సలహాలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మీరిచ్చే సలహాలు సూచనలు ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు.గిరిజన, గిరిజనేతర రైతులకు కూడా పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు రైతుబంధు పథకంపై తన మనసులో మాటను 10 ఎకరాల్లోపు రైతులకు రైతు భరోసా పథకం వర్తింపచేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు ఇచ్చే సూచనలు ,సలహాలు ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుక వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జగ్గుతండా గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం చేశారు .బాలుర హైస్కూల్ లో వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలను నాటారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించి అక్కడ వార్డులో ఉన్న రోగులతో వైద్యం ఎలా అంతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధికారి వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు ,సోసైటి డైరెక్టర్ లు ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై,గంజాయి, డ్రగ్స్ పై అవగాహన






- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- విద్యార్థుకు వ్యసనాలకు బానిసలుగా మారద్దు: ఏసీపీ వెంకటరమణ

జ్యోతి నగర్ జులై 3 పెద్దపల్లి అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజీ) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ గోదావరిఖని పట్టణం లోని కాకతీయ జూనియర్ కళాశాల లో బుధవారం సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్స్ ఏసిపి వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ... రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ఇటీవల చోటు చేసుకుంటున్న సైబర్ నేరాలు పెట్టుబడుల మోసాలు, ఓటీపీ, వీడియో కాల్స్, లోన్ యాప్ లు, ఫెడెక్స్ కొరియర్ పేరుతో జరుగుతున్న మోసాలు తదితరాల గురించి విద్యార్థులకు వివరించారు. ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు పెరుగుతుండటం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ప్రస్తుత కాలంలో చిన్న చిన్న విషయాలకే తీవ్ర ఒత్తిడి లో క్షణిక ఆవేశం లో మనిషి తనను తాను కంట్రోల్ చేసుకోలేక చనిపోవాలని నిర్ణయం తీసుకుంటారు కానీ తర్వాత తన కుటుంబ సభ్యులు ఎంత బాధ పడేది అర్థం చేసుకోలేరు అని అన్నారు. ఎలాంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చుట్టుపక్కల గాని మీ గ్రామంలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు,ఈ కార్యక్రమం లో క్రైమ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, సిబ్బంది వెంకటేష్, కుమార్, శ్రీనివాస్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదావరిఖని 1 టౌన్ పరిధిలోనీ బ్యాంకుల వద్ద పోలీసుల ఆకస్మిక తనిఖీలు






జ్యోతి నగర్ జులై 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకుల వద్ద అమాయక బాధితుల నుండి డబ్బు దొంగతనాలు, ఏటీఎం ల వద్ద మోసం చేసి డబ్బులు దొంగతనాలకు పాల్పడకుండా, ఇతర నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్నటువంటి వ్యక్తులను తనిఖీ చేయడం జరిగింది. బ్యాంక్ ల వద్ద భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు మరియు అత్యవసర పరిస్థితుల్లో పనిచేసే అలారం సిస్టం పనితీరు ను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా బ్యాంకు సంబంధించిన సిబ్బందితో బ్యాంకులలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే వెంటనే డయాల్ 100 కాని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలపడం జరిగింది.

## పల్లె సాక్షిత్ రావు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో అరటి పండ్ల పంపిణీ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 03 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ జరిగింది. తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కుమారుడు పల్లె సాక్షిత్ రావు జన్మదినం సందర్భంగా అరటి పండ్ల పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం బి.శ్యామ్,ఉపాద్యాయులు కనకం స్వామి,ఏ.మురళయ్య,శ్రీకాంత్, బి.తిరుపతి, డి.సమ్మయ్య,ఆర్.సదయ్య,కే. రాజమౌళి పాల్గొన్నారు.

## ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసి లకు ఘనంగా వీడ్కోలు సమావేశం

**హాజరైన నాప్ కబూ చైర్మన్ కొండూరు రవీందరు రావు**



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జులై 3 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసిలు పదవీకాలం ముగియడంతో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాపు కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు పాల్గొని ప్రజా ప్రతినిధులను శలువతో సన్మానించారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ కరుణ.జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ.వైస్ ఎంపీపీ లత. ఎంపీడీవో రాజేందర్. సెస్ డైరెక్టర్ నారాయణరావు. మండల అన్ని గ్రామాల ఎంపీటీసీలు అధికారులు.నాయకులు పాల్గొన్నారు

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి...

- ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి...
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్య సంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలి...
- తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్...



మహబూబాబాద్ /గార్ల /జులై 3/అక్షరం న్యూస్...

ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా కొనసాగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా విద్య శాఖ అధికారి రామారావు కు పలుడిమాండ్లతో కూడిన మేమోరాండం సమర్పించారు అనంతరం భూక్యా హరినాయక్ మాట్లాడుతూ,రకరకాల పేర్లతో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లు, కాలేజీలు విద్యార్థులను, తల్లిదండ్రులను మభ్యపెడుతూ విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు.ఎలాంటి అనుమతులు లేకుండా, అనుభవం లేని ఉపాధ్యాయులను నియమించుకొని, కనీస సౌకర్యాలు కల్పించకుండా కేవలం లాభాల కోసమే విద్యాసంస్థలు నడుస్తున్నాయని అన్నారు. విద్యార్థులు చదువుకుంటే విద్య అందడం లేదు కానీ విద్యను కొనుక్కునే పరిస్థితి వచ్చిందని అన్నారు. రోజురోజుకీ పేదలు మధ్యతరగతి వర్గాలకు విద్య అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యాసంస్థలపై పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని అన్నారు.

ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల కట్టడికి జి ఓ నెంబర్ 1,42 లను పకడ్బందీగా అమలు చేయాలని,తక్షణమే ఫీజుల నియంత్రణకు అసెంబ్లీలో చట్టం తిసుకోరావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు .విద్య హక్కు చట్టం- 2009 ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో గిరిజన దళిత పిల్లలకి 25% ఉచిత సీట్లు కేటాయించాలని ఉన్నప్పటికీ పాటించడం లేదని అన్నారులి తక్షణమే ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ ,నాయకులు సాయికుమార్,శ్రీను,రమేష్, సుధాకర్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలలో భాగంగా చెట్లు నాటిన బిజేపి శ్రేణులు...





- **పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ చెట్లు నాటాలి..**
- **బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి.**

జ్యోతి నగర్ జులై 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు బుధవారం కూడా రామగుండం నియోజకవర్గంలోని పలు బూత్ లలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బిజేపి రామగుండం ఇంచార్జ్ లికందుల సంధ్యారాణిలి ముఖ్య అతిథిగా హజరై కార్యక్రమాలలో పాల్గోన్నారు.గోధావరిఖని, విఠల్ నగర్ 7బి కాలనీలో తిలక్ నగర్ మండల అధ్యక్షులు గోపగాని నవీన్ గౌడ్ సహకారంతో 184 బూత్ అధ్యక్షులు పల్లపు సంపూర్ణ ఇంటింటికి చెట్లు పంపిణి చేసే కార్యక్రమాన్ని చేపట్టగా ఈ కార్యక్రమానికి లికందుల సంధ్యారాణి హజరై వారి చేతుల మీదుగా చెట్లు పంపిణి చెయ్యడం జరిగింది.అనంతరం 8 ఇంక్లైన్ కాలనీ మండల అధ్యక్షులు కొమ్ముగట్టన్న ఆద్వర్యంలో నిర్వహించిన చెట్లు నాటే కార్యక్రమంలో కందుల సంధ్యారాణి పాల్గోన్నారు.ఈ సంధర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ...శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ 'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రచారాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.తల్లితో కలిసి తల్లిపేరుతో మొక్క నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాముయ్యలు కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచారం నిర్వహించి మొక్కలు నాటడమే దీని లక్ష్యం అని తెలియజేసారు.పర్యావరణ హితం కోసం పార్టీ పిలుపు మేరకు రామగుండం నియొజకవర్గంలో ప్రతీ బూత్ స్థాయిలోని కార్యకర్త చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం సంతోషించదగ్గ విషయంగా భావిస్తున్నామన్నారు.దేశంకొసం ధర్మం కొసం సామ ప్రసాద్ ముఖర్జీ ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీ నేడు భారతీయ జనతా పార్టీగా అవతరించి అందులో మనమంతా భాగస్వామ్యమై నరేంద్ర మోడీగారి నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం కార్యకర్తలుగా గర్వపడాల్సిన అవసరం ఉందని అన్నారు.పార్టీ పిలుపు ఇచ్చినా రామగుండం నియొజకవర్గంలో బూత్ స్థాయిలో అంతా కలిసికట్టుగా కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయంగా భావిస్తున్నామన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతం అనేక పరిశ్రమలతో కాలుష్య కోరల్లో చిక్కుకుందని అన్నారు.ప్రతీ ఒక్కరు మొక్కలని నాటి వాటిని బాధ్యతో పెంచినపుడు మాత్రమే ఈ కాలుష్యం నుండి మనకి మనం రక్షించుకోగలుగుతామని తెలియజేసారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొప్పగాని నవీన్ గౌడ్, గుండబోయిన భూమయ్య, కొమ్ము గట్టయ్య, ముకిరి రాజు, ఐతే పవన్,ప్రవీణ్, కండెసాగర్, రాజు, ప్రకాష్, రజనీకర్,రజిత,మంగ,పద్మ,మంద లక్ష్మీ,స్వప్న, లత, రమ,రేణికుంట రాములు, వెంకటేష్,కిరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు





- **రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
- **ఆలోచన బాగా ఉన్న, ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవు**
- **మొక్కల పెంపకంపై ఖచ్చితమైన ఆడిట్ నిర్వహించాలి**
- **ఇంటింటికి సర్వే చేసి అందించిన మొక్కల స్థితిగతుల వివరాలను తెలుసుకోవాలి**
- **వనమహెూత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి**

పెద్దపల్లి, ప్రతినిధి జూలై -03 అక్షరం న్యూస్‌బీ

వన మహెూత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొక్కల పెంపకం, సంరక్షణలో నాణ్యత పెరగాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.

బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పెద్ద కల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మునిసిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి లతో కలిసి మొక్కలు నాటి వన మహెూత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి పర్యావరణ సమతుల్యత , మొక్కల పెంపకం, పచ్చదనం ప్రాముఖ్యత విద్యార్థి దశ నుంచే పిల్లలకు తెలియాలనే ఉద్దేశ్యంతో కళాశాల వద్ద వన మహెూత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అధికారులు జవాబుదారీతనంతో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం చాలా మంచి ఆలోచన అని, దీనివల్ల అనేక లాభాలు ఉంటాయని తెలిపారు. ఆలోచన బాగా ఉన్న ఆచరణ సరిగ్గా లేకపోతే ఆశించిన ఫలితాలు దక్కవని, పటిష్ట కార్యాచరణతో వన మహెూత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను నాటడంలో పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకోకుండా, తక్కువ మొక్కలు నాటినప్పటికీ వాటిని వంద శాతం సంరక్షించాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కలు, రోడ్డుపై నాటే మొక్కల లెక్కలు పక్కాగా ఉండాలని అన్నారు.

పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాల్లో అవసరమైన మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రభుత్వం నాటుతున్న మొక్కలు, ఇండ్లకు పంపిణీ చేస్తున్న మొక్కల ఆడిట్ నిర్వహించాలని అన్నారు. మొక్కల పంపిణీ పూర్తి చేసిన తర్వాత రెగ్యులర్ గా ఇంటింటికి సర్వే నిర్వహిస్తూ ఆ మొక్కల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు.

పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన పూల మొక్కలు, ఇతర మొక్కలు కుండీలలో పెంచే విధంగా అందించే అవకాశాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు. మన జిల్లాలో ఉన్న ఎన్.టి.పి.సి., ఆర్.ఎఫ్.సి.ఎల్., సింగరేణి, కేశోరాం సిమెంట్, రైస్ మిల్లులు, మొదలగు పరిశ్రమలు వాటి పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించేలా చూడాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు చేపట్టిన వన మహెూత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంలా కొనసాగించాలని, రాజకీయాలకతీతంగా అందర్నీ కలుపుకొని పనిచేయాలని, ఆర్ అండ్ బీ శాఖ ప్రణాళికలు దృష్టిలో పెట్టుకుని రోడ్డుకు ఇరు వైపులా కొంచెం స్థలం విడిచిపెట్టి మొక్కల పెంపకం చేపట్టాలని మంత్రి సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం చెట్లను నరికి వేయకుండా ట్రాన్స్ ప్లాంట్ చేసే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం ప్రాముఖ్యతను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజలకు అవగాహనకల్పించాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహెూత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూలి ప్రస్తుత సంవత్సరం జిల్లాలో 27 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించామని, వంద శాతం నాటిన మొక్కల సంరక్షణకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి మంత్రి చేతుల మీదుగా వన మహెూత్సవం కార్యక్రమం ప్రారంభించు కోవడం చాలా సంతోషకరమని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను అధిగమిస్తూ వన మహెూత్సవం కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని పోవాలని అన్నారు.మొక్కలు నాటే సమయంలో కరెంటు పోల్ దగ్గర పెట్టడం, రోడ్డుకు సమీపంలో నాటడం మానివేయాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలో ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్న మొక్కల పెంపకాన్ని పర్యవేక్షించేందుకు అందుబాటులో ఉన్న సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలని ఎమ్మెల్యే సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిపెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ,లి చెట్ల సంరక్షణ ద్వారా భూ సంరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ బడ్జెట్ లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కు కేటాయించుకొని ప్రస్తుత సంవత్సరం లక్షా 30 వేల మొక్కల పెంపకం లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కింద 11 వేల మొక్కలు, బ్లాక్ ప్లాంటేషన్ కింద 7 వేల 600 మొక్కలు, మిగిలిన మొక్కలు ఇండ్లకు పంపిణీ చేసేలా ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్లు నాటే మొక్కల సంరక్షణ కోసం అవసరమైన మేరకు ట్రీ గార్డులు, వాటికి నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇండ్లకు అందించే మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యతను పౌరులు తీసుకోవాలని, గ్రీన్ పెద్దపల్లి రూపకల్పన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో పౌరులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

అంతకుముందు మంత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ, డిగ్రీ కళాశాల గ్రౌండ్ ను విద్యార్థుల సౌకర్యార్థం గ్రౌండ్ చుట్టూ గార్డెనింగ్, ప్లే గ్రౌండ్ గా అభివృద్ధి చేయాలని, దీనికి సంబంధించిప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని మంత్రి సూచించారు.

ఈ సమావేశంలో ఏ.సి.పి. -జి. క్రిష్ణ, పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, డి.ఆర్.డి.ఓ. రవీందర్, జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జెడ్పిటిసి రామ్మూర్తి, మున్సిపల్ కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ గుంతల తవ్వకాన్ని పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ





పెద్దపల్లి, ప్రతినిధి జూలై -03 అక్షరం న్యూస్

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బుధవారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు నాటేందుకు తవ్వుతున్న గుంతలను పరిశీలించారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు నాటే సమయంలో రోడ్డుకు ఇరువైపులా కొంత స్థలం విడిచిపెట్టి మొక్కలు నాటాలని, దానికి అనుగుణంగా గుంతలు తవ్వాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాల వద్ద, వైర్ల క్రింద మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వరాదని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజా పాలన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, పెద్దపల్లి ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకున్నా ప్రజలతోనే ఉండండి..

- వారికే రాజకీయ భవిష్యత్తు....
- పెద్దపల్లి మండల పరిషత్ వీడుకోలు సమావేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి జులై 3 అక్షరం న్యూస్

పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై ఉన్న వాళ్లను ప్రజలు ఆదరించి ప్రజా ప్రతినిధి చేస్తారని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయలల్లో సర్వసభ్య సమావేశాలాల్లో పాల్గొని పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు దిశ నిర్దేశం చేశారు. పెద్దపల్లి మండల పరిషత్ ఆవరణలో నూతనంగా నిర్మించిన దుకాణ సముదాయాలను (షేటర్స్) ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారుఈ సర్వసభ్య సమావేశాలలో ఎంపీపీతో పాటు ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన వారిని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ నాయకునికి అహంకారం ఉండకుండా ప్రజలతో మమేకమైన ఉండాలని అన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారు అన్నారు. ప్రజలకు నచ్చకుంటే ఓటుతో బుద్ధి చెప్తారు అన్నారు. నాయకునిగా ఎదగాలంటే ప్రజా సమస్యలు ఎప్పుడు ముందుండి పని చేస్తే ప్రజలు ఎల్లవేళలా నాయకుని ఆదరిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి, ఎంపీటీసీలు, గ్రామాల మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ రిబ్బన్ క్లబ్ ల ద్వారా హెచ్ఐవి పై విద్యార్థులకు అవగాహన




పెద్దపల్లి టౌన్ జూలై 03 అక్షరం న్యూస్

పెద్దపల్లి టౌన్ జేఎన్టీయూ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ పీర్ లీడర్స్ సదస్సు బుధవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్న ప్రసన్న పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకొని హెచ్ఐవి నియంత్రణ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు రిసోర్స్ పర్సన్స్ ప్రొఫెసర్ నరసింహారావు మాట్లాడుతూ రిబ్బన్ క్లబ్ ప్రోగ్రాం ద్వారా సమ వయస్కు లకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించడంలో ముందుండాలన్నారు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం జిల్లా ప్రోగ్రాం అధికారి కే సురేందర్ రెడ్డి ట్రినిటి విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యూత్ కోఆర్డినేటర్ గందే రమేష్ ఐసిటిసి సూపర్వైజర్ శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ మణి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజేందర్ ఐసిటిసి కౌన్సిలర్ 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు

## తబిత ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

**=లక్ష రూపాయలు బట్టలు పంపిణీ**





జ్యోతి నగర్ జులై 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస

పులవేణి క్రాంతి కుమార్-అనిత దంపతుల కుమార్తె మహాలక్ష్మి పుట్టినరోజు వేడుకల సందర్భంగా బుధవారం రామగుండం తబిత ఆశ్రమంలోనీ పిల్లలందరికీ సుమారు లక్ష రూపాయల విలువైన నూతన వస్త్రాలను దంపతులు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమం పిల్లలకు భోజనాలను ఏర్పాట్లు చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఆశ్రమంలో ఉండే అనాధ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలను క్రాంతి దంపతులు కొనసాగించడం పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాగృతి అధ్యక్షులు పెంట రాజేష్, రాజ్ కుమార్, సాగర్, ప్రుద్వి, రాజు,ప్రసాద్, లక్ష్మణ్ ఆశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో విద్యారంగం...

- విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం దృష్టి సారించాలి...
- తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి...
- పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ...



మహబూబాబాద్ /గార్ల /జులై 3/అక్షరం న్యూస్...

జులై ఆరవ తేదీన సంగారెడ్డిలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు ) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కరపత్రాలు ఆవిష్కరించారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్ మాట్లాడుతూ,

విద్యారంగం బహుళ జాతి సంస్థలకు పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు లాభాలుగా తెచ్చి పెట్టే రంగంగా తయారైందని,ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి అణగారిన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ సర్కార్ తెచ్చిన "నూతన జాతీయ విద్యా విధానం - 2020 తీసుకొచ్చి శ్రామిక వర్గాల పిల్లలకు, పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేదిగా ఉందని,విద్యారంగంలో సైంటిఫిక్ టెంపర్ పెంచే విద్యా విధానాన్ని కొనసాగించకుండా, మూఢ విశ్వాసాలను పుక్కిటి పురాణాలను, కాలం చెల్లిన సాంప్రదాయాలను,మనవాద సిద్ధాంతాలను సిలబస్ లో ప్రవేశపెడుతున్నారని, ఇది ముమ్మాటికీ రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు.

త్యాగాల పునాదుల మీద కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంను ఎదుర్కొంటుందని,గత పదేళ్ళ కాలంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రధానంగా విద్యారంగాన్ని కోలుకోలేని విధంగా ధ్వంసం చేసిందని,యూనివర్సిటీలను పూర్తిస్థాయిలో నిర్లక్ష్యానికి గురిచేసిందని, యూనివర్సిటీలకు వీసీలను, నియమించకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని,సగానికి సగం ప్రొఫెసర్, లెక్చరర్, ఇతర సిబ్బంది పోస్టులను ఏళ్ల తరబడి భర్తీ చేయలేదని,ఇక ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలకు కనీస, మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. విద్యార్థులు లేరనే పేరిట 6వేల స్కూల్లు రద్దు చేసిందని, కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నెన్నో వాగ్దానాలు చేసిందని,తొలి బడ్జెట్లో 20% నిధుల్ని కేటాయించాల్సిన చోట 7.8% మాత్రమే కేటాయించిందని,ఈ నిధులు పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు ధ్వంసమైన విద్యారంగాన్ని పునర్ నిర్మించుకోవాల్సిన అవసరాన్ని గుర్తించడంతో పాటు మొత్తం విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం ఉద్యమించాల్సిన అవసరముందని అన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని అందుకు విద్యార్థులు తన భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుటకు జనరల్ కౌన్సిల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో విజయ్,అభిలాష్,వినేష్,పూర్ణేశ్వర్ భరత్, రహీం పాషా ప్రకాష్, వినయ్, చరణ్, లోకేష్,హేమంత్, రెహానా, శ్రావణి, అంజూమ్, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్...

- బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాద్యతగా వ్యవహారించాలి...
- చిన్నారుల మొహంలో చిరునవ్వులు చిందించేలా చేద్దాం నిస్సహాయత లేని చిరునవ్వులే మన లక్ష్యం...
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి...
- చిన్న పిల్లల్ని ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు...
- బాలల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సమాజంలోని ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలి సమన్వయంతో పనిచేసి చిన్నారులను బాల్యాన్ని కాపాడుదాం...
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్...



మహబూబాబాద్ /గార్ల /జులై 3/అక్షరం న్యూస్...

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ పదవ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ తెలిపారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆపరేషన్ ముస్కాన్-%శ% అధికారులు, మరియు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు పోలీసులు శాఖతో పాటు ఇతర శాఖలా అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 02 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్-%శ%లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు. ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో డిఎస్పీ గంద్రతి మోహన్ గారి ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-%శ% బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ మోహన్ గారు ముస్కాన్ అధికారులకు సూచించారు .గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు. బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కిరాణషాపులలో, మెకానిక్ షాపులలో,హొటళ్లలో,ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన,వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ నాగవాణి, డి డబ్ల్యూ ఓ వరలక్ష్మి, సి డబ్ల్యూ సి మెంబర్ దేవిడ్, డిప్యూటీ డి యం హెచ్ ఓ అంబరీష్, లేబర్ కమీషనర్ జగదీష్, లేబర్ ఆఫీసర్ రమేష్, డిఈఓ రామారావు, బాల రక్షా భవన్ కోర్డినేటర్ లక్ష్మి, డీసీపీవో వీరన్న, నరేష్, చైల్డ్ లైన్ కోర్డినేటర్ వెంకటేష్, కళ్యాణి, వసుంధర, ప్రభు, అనిల్, సీసీఎస్ సీఐ చంద్రమౌళి, డి సి ఆర్ బి సిఐ సత్యనారాయణ, సి సి ఎస్ ఎస్.ఐ ఉమా,మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధానకర్యదర్శి గా జక్కుల సందీప్



పెద్దపల్లి టౌన్ జూలై 03 అక్షరం న్యూస్

బి.సి విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గా జక్కుల సందీప్ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి నియమించారు నా నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి శంకర్ మరియు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఇజ్జగిరి సాకేత్ కి మరియు ఉమ్మడి జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ పటేల్ కి ఉమ్మడి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు నారోజు రాకేష్ చారికి కరీంనగర్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ కి కరీంనగర్ జిల్లా యువజన సంఘం వర్కింగ్ పెసిడెంట్ మాదాసు సంజీవ్ పటేల్ కి కృతజ్ఞతలు ధాన్యవాదములు తెలియజేస్తున్నాను అని తెలిపారు బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కరించుటకు నావంతు కృషి చేస్తానని పెండింగ్ లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ సాధించేవరకు స్కూల్లో ఫీజులను నియంత్రించే వరకు పోరడుతానని జక్కుల సందీప్ తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలలో నూతన ఉపాధ్యాయులకు సన్మానం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 03 అక్షరం న్యూస్

రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఉపాద్యాయులను తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు. హెచ్.ఎం బి.శ్యామ్(విలోచవరం),ఉపాద్యాయులు బి.తిరుపతి (బేగంపేట), డి.సమ్మయ్య(ఓడేడు),ఆర్.సదయ్య(పోతారం),కే. రాజమౌళి(ఎల్కలపల్లి) నుండి బదిలీపై రాగ,వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు కనకం స్వామి,ఏ.మురళయ్య,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు బంద్ కు ఐక్య విద్యార్థి సంఘాల పిలుపు...



జులై 4 న విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలి...

ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు...

మహబూబాబాద్ /గార్ల /జులై 3/అక్షరం న్యూస్...

జులై 4న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, వి జె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుగు మనోజ్ కుమార్, ఎస్ఎఫ్ఐ, జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, ఏఐవైఎఫ్ కార్యదర్శి ప్రవీణ్, అశోక్ లు మాట్లాడుతూ,కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్టిఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందని దేశవ్యాప్త ఆందోళనలు జరిగిన దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు, చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా జులై 4 న జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జ్యోతి బసు, వెంకటేష్, వికాస్, బల్లెం చంటి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ డిపో నుండి ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసులు ప్రారంభం...



ప్రారంభించిన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే లు భూక్యా మురళీనాయక్, రీజినల్ మేనేజర్ డి. విజయ భాను...

మహబూబాబాద్ /గార్ల /జులై 3/అక్షరం న్యూస్... మహబూబాబాద్ డిపో నుండి 2 కొత్త ఎక్స్ప్రెస్ సర్వీసులు వేములవాడ భద్రాచలం వయా,,కేసముద్రం, నెక్కొండ సర్వీసులను వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు, మరియు, భూక్య.మురళి నాయక్ ఎమ్మెల్యే మహబూబాబాద్, రీజినల్ మేనేజర్ వరంగల్ డి.విజయ భాను చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.మొదటి ఎక్స్ప్రెస్ బస్సు మహబూబాబాద్ నుండి వేములవాడకు వయా,,కేసముద్రం ,నెక్కొండ, వరంగల్, కరీంనగర్ మీదుగా వెళ్ళునున్నట్లు తెలిపారు.మహబూబాబాద్ నుండి వేములవాడకు ఉదయం 6:15 ని,,బయలుదేరి కేసముద్రం నుండి 7:00 గంటలకు బయలుదేరి వేములవాడకు ఉదయం 11:30 ని,,లకు చేరుకుంటుందని,తిరిగి వేములవాడ నుండి 12:00 గంటలకు బయలుదేరి హనుమకొండ నుండి కేసముద్రం సాయంత్రం 4:45 నిమిషాలకు చేరుకుని మహబూబాబాద్ 5:30 నిమిషాలకు కు చేరుకుంటుందని తెలిపారు.వేములవాడ బస్సు టికెట్ ధరలు.. మహబూబాబాద్ నుండి వేములవాడకు 250 రూ.కేసముద్రం నుండి వేములవాడకు 230 రూ.నెక్కొండ నుండి వేములవాడకు 200 రూపాయలు రెండవ ఎక్స్ప్రెస్ సర్వీసు హనుమకొండ నుండి భద్రాచలం వయా,,కేసముద్రం నెక్కొండ మీదుగా వెళ్ళను అని తెలిపారు. హనుమకొండ నుండి భద్రాచలం కు ఉదయం 8 :15 నిమిషాలకు బయలుదేరి కేసముద్రంకు ఉదయం 9:40 నిమిషాలకు చేరుకొని అక్కడి నుండి మైబాద్ మీదుగా భద్రాచలం కు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు చేరుకుంటుందని,తిరిగి మహబూబాబాద్ కు 2:00 గంటలకు బయలుదేరుతుందని అన్నారు. హన్మకొండ నుండి భద్రాచలం 270 రూపాయలు నెక్కొండ నుండి భద్రాచలం 220 రూపాయలు కేసముద్రం నుండి భద్రాచలం 190 రూపాయలు గా టికెట్ ధరలు నిర్ణయించినారు.ఇట్టి సౌకర్యాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆర్ ఎమ్ డి .విజయ భాను తెలిపినారు . డిపో మేనేజర్ ఎం .శివ ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, అఏ ఎమ్ ఎఫ్ పాపిరెడ్డి, టీ 12 ఈ ఎస్ చారి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన కర్తవ్యం





- నీతి నిజాయితీగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చెస్తాను
- నేను తప్పు చేయను ఎవరిని తప్పు చేయనివ్వను
- ప్రతీ ఒక్కరూ ప్రజలకు జవాబుదరిగా ఉండాల్సిందే -స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్ గడ్,జులై03, అక్షరంన్యూస్ : జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా మండలానికి చెందిన 101మంది లబ్ధిదారులకు 1కోటి 01లక్ష 11వేల 716 రూపాయల విలువగల చెక్కులను అలాగే 6గురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 1లక్ష 37వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పదవి కాలం ముగుస్తున్న ఎంపిటిసిలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరే విధంగా కొత్త పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు.గత ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పులు చెసిందని,ఆదాయానికి మించిన అప్పులు తేవడం వాళ్లే ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. ఆగస్టు 15లోపు రుణ మాఫీ జరుగుతుందని అన్నారు. ఎంపిటిసిలు పదవి కాలం ముగుస్తుందని బాధపడవద్దని, పదవిలో ఉన్నా లేకున్నా సేవ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ సూచించారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన కర్తవ్యమని నీతి, నిజాయితీగా పని చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అధికారులు కూడా అంతే నిబద్ధతతో పని చేయాలనీ సూచించారు. నేను తప్పు చేయను, తప్పు చేయనివ్వని స్పష్టం చేశారు. తప్పు చేయాలనే ఆలోచన ఉన్న వాళ్ళు వేంటేనే వెళ్లిపోవాలని, ఒకవేళ నా ద్రుష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని పేర్కొన్నారు.మండలంలో చాలా రోడ్లు అద్వానంగా ఉన్నాయని, త్వరలోనే రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.జఫర్గడ్ నుండి సూరారం రోడ్డుతో పాటు మండల కేంద్రంలో 3.కోట్లతో నూతన మండల కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్యా, పేద ప్రజలకు మరుగైన వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించాలనే లక్ష్యం ముందుకు వెళ్తున్నానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్,జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు,వైస్ ఎంపీపీ కనకయ్య,తహసీల్దార్ ఆంజినేయులు, ఇంచార్జి ఎంపీడీఓ సుమన్,జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సర్వసభ్య సమావేశం




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 03 అక్షరం న్యూస్ :

రామగిరి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖల అధికారుల పరిధిలో జరిగిన పురోగతిని వినిపించారు. గ్రామాల్లో పారిశుద్ధ మంచినీటి వసతులపై శ్రద్ధ చూపాలని ఎంపీపీ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు, ఎంపీడీవో శైలజా రాణి , వైస్ ఎంపీపీ కాపరుబోయిన శ్రీదేవి భాస్కర్, ఎంపీటీసీ కామ శ్రీనివాస్, ఏం కరుణ కుమారస్వామి, సుకన్య, ఉమా కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం మానవాళి మనుగడకే ప్రమాదకరం...




లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు

ఖమ్మం /తల్లాడ జూలై 3 (అక్షరంన్యూస్)

ప్లాస్టిక్ వాడకం మానవాళి మనుగడకే అత్యంత ప్రమాదకరమని లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు, ప్రభుత్వ వైద్యులు బొలికొండ శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వాడక నిషేధ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ క్లబ్, ఫిమేల్ యోగ క్లబ్ లతో కలిసి ప్లాస్టిక్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన విధానంలో ప్లాస్టిక్ వాడకం అత్యంత హానికరమైనదని అన్నారు. ప్లాస్టిక్ వాడకం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులు మట్టిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుందని ప్లాస్టిక్ వాడకం వలన మనంతట మనమే మన ప్రాణాలకే ముప్పు కలిగించుకుంటున్నామన్నారు ప్రజలు బజారుకు వచ్చినప్పుడు ఇంటి నుండి గుడ్డ సంచులు తెచ్చుకోవాలన్నారు ప్లాస్టిక్ ను వాడటం నిషేధం విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. అనంతరం వారు కాటన్ చేతి సంచులను ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి ఏ గోవిందరావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీదేవి, యోగా పరివార్ అధ్యక్షులు శ్రీలతారెడ్డి, కార్యదర్శి ప్రతిమ, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ డిపిసి రావు, కార్యదర్శి ఖాదర్ బాబు, సభ్యులు రమేష్, పుల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని పదవీ విరమణ సన్మానం...



ఖమ్మం/ తల్లాడ జూలై 3 (అక్షరంన్యూస్)

జూన్ 2024 లో పదవి విరమణ పొందిన

జయ లీల ఎస్ బిటి ప్రాథమిక పాఠశాల ఏన్కూర్ కి సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కే సైదయ్య మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఈ మండలంలోని పనిచేస్తూ అనేకమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది సఫలీకృతమయ్యారని అన్నారు.

ఈ సందర్భంగా పదవీ విరమణ ఉపాధ్యాయురాలు జయ లీల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులందరికి నోటు పుస్తకాలు, పెన్నులు పలకలు ,అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ , ప్రేమానందం , ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాఘవరావు , వర్జినియా సులోచన, అంగనవాడి అరుణ , పిఆర్పీ కృష్ణ ప్రసాద్, ఎంపీటీసీ సిబ్బంది, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగి నందంను సన్మానించిన డీఎం సురేఖ



మెదక్ బ్యూరో/గజ్వేల్, జూలై 03(అక్షరం న్యూస్)

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో పని చేసిన ఉద్యోగి ఆర్.నందం (ఆర్ హెచ్ సీ) దుబ్బాక డిపోకు బదిలీపై వెళ్తుండడంతో డీఎం సురేఖ శాలువాతో సన్మానించారు. బుధవారం నాడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోలో బదిలీపై వెళ్తున్న ఆర్.నందంను డీఎం సురేఖ శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా నందం మాట్లాడుతూ.. డిపోలో తనకు సహకరించిన అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ బాబు నాయక్, సూపరిండెంట్ పాల్, అకౌంటెంట్ ఆది మల్లయ్య, సిబ్బంది రాజు, దామోదర్, జనార్ధన్, సెక్యూరిటీ కానిస్టేబుల్ ప్రేమ్ కుమార్, డ్రైవర్ బిక్షపతి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ప్రతిష్ఠను దిజార్చరాదు !

జూలై 3 (అక్షరంన్యూస్)

లోక్‌సభలో విపక్షాల బలం పెరగడంతో సమస్యలపై చర్చకు అవకాశం వచ్చింది. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై చర్చ చేయడానికి కార్యాచరణతో ముందుకు రావాలి. బలమైన విపక్షంగా కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వానికి వణుకు పుట్టించేలా పనిచేయాలి. అంతేగానీ హిందువులను నిందించడం లేదా, గోలచేయడం ద్వారా ప్రజల సమస్యలను ప్రస్తావించలేదు.పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లో పనితీరు ముఖ్యం. అయితే అందుకు భిన్నంగా విపక్ష నేతలు వ్యవహరిస్తూ..పార్లమెంట్‌ను అపహాస్యం చేస్తున్న తీరు గర్హనీయం. పద్దతులు, సంప్రదాయాలు కొనసాగించాల్సిన విపక్షం అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణం కాక మరోటి కాదు. విపక్షనేత రాహుల్ హిందువులను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలు దారుణం. ఈ దేశం ఎంతగా గాయపడ్డదో..ఎంతగా చితికి పోయిందో చరిత్ర చదివి తెలుసు కోవాలి. ప్రధాని అన్నట్లుగా రాహుల్ నిజంగానే పిల్ల చేష్టలు చేస్తున్నారు. ఆయనకు హుందాతనం లేకుండా పోయింది. హిందువులను ఉగ్రవాదులుగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన తీరు దుర్మార్గం. హిందువుల ఉగ్రవాదులు అయితే ఈ దేశంలో దాడులు జరిగేవి కావు. ముస్లింలు, కుషాణులు, బ్రిటిషర్లు, ఫ్రెంచ్, డచ్చ్ వారు ఇక్కడకు వచ్చే ధైర్యం చేసేవారు కాదు. భారతీయులు శాంతికాముకులు కనుకనే వీరంతా దాదాపు 15,16 శతాబ్దాలు పాలించారు. ఇక్కడ ఆలయాలను ధ్వంసం చేసినా, మతమార్పిడులు చేసినా, మానభంగాలు చేసినా, ఆస్తులను ధ్వంసం చేసినా, నలందా లాంటి విశ్వవిద్యాలయాలను తగులబెట్టినా సహించారు. దేశాన్ని ముక్కలు చేసినా సహించారు. ఇవన్నీ చరిత్ర. కాల్పనికం కాదు. వీటిని రాహుల్ చదివి అర్థం చేసుకోవాలి. కుటుంబ పరంగా అందలం దక్కించుకున్న రాహుల్ భారతీయలు గురించి తెలుసుకోవాలి. పార్లమెంటులో ఏదేని అంశంపైనా చర్చకు ఓ పద్దతి, నిబంధనలు ఉంటాయి. వాటిని గుర్తించి చర్చ చేయించేలా, ప్రభుత్వాన్ని నిలదీయాలి. కానీ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో చేపల మార్కెట్లో లాగా నినాదాలు చేయడం, అల్లరి చేయడం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ప్రధాని ప్రసంగం వినడం ఇష్టం లేకపోతే పార్లమెంటును వీడాలి. అంతేగానీ గోలచేయడం దారుణం.చివరకు పెద్దల సభలో కూడా గోలచేసిన తీరు క్షంతవ్యం కాదు. లోక్‌సభలో గంటల పాటు గోల చేస్తున్నా..వారిని రాహుల్ వారించక పోవడం రాహుల్ పిల్లచేష్టలకు పరాకాష్టగా చూడాలి. ప్రధాని, మంత్రుల, విపక్ష సభ్యులు అంతా కూడా పార్లమెంటులో చిత్తశుద్దితో పనిచేయాలి. సమస్యలను పరిష్కరించకున్నా ఫర్వాలేదు. కానీ వాటిపై చర్చకు ఆస్కారం ఇవ్వాలి. దేశంలో ఉన్న సమస్యలు కనీసం ప్రజలకైనా తెలియాలి. ప్రజలు ఏయే సమస్యలు ఎలా ఎదుర్కొంటున్నారో పార్లమెంటులో చర్చ ద్వారా దేశ ప్రజలు గుర్తించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎన్నడూ జరగనన్ని నేరాలు, ఘోరాల సంఘటనలు దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ అనేకం జరుగుతన్నాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ఇవన్నీ ప్రస్తావించాల్సి ఉండేది. నీట్‌పైనా ప్రస్తావించారు. వీటికి ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో నిలదీసే అవకాశం కూడా ఉంది. కానీ విపక్షం అలా చేయకుండా గోలతో పార్లమెంటును మార్కెట్‌కన్నా అధ్వాన్నంగా చేశారు. స్కూళ్లో పిల్లలు అల్లరి చేస్తే టీచర్లు దండస్తారు. ఇక్కడ వీరిని ఎవరు దండించాలి. ఇలాంటి వారు పార్లమెంట్ సభ్యులుగా అర్హులా అన్నది తేల్చాలి. ఇలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోక పోవడంపై మార్పు కానరావడం లేదు. పార్లమెంట్ అంటే మోడీ లేదా విపక్ష పార్టీలకో సంధించిన వ్యవహారం కాదు. ఇది దేశ ప్రజల ఆస్తి. వీరు సమస్యలను చర్చించి పరిస్కరించాలని ప్రజలు ఎన్నుకుని పంపారు. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటోంది. వాటిపైన చర్చచేయాలి. ఎవరు బాధ్యులో ఎవరు బాధ్యులు కాదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఐటి,ఇడి దాడుల పైనా చర్చించాలి. అక్రమా లను నిలదీయాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. ప్రధాని మోడీ చెప్పిన లెక్కలపై కసరత్తు చేసి,నిజాలు బయట పెట్టాలి. అలాగే రాష్ట్రాలకు నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బులపైనా జవాబుదారీ తనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇచ్చాయో సిఎంలు ప్రకటించాలి. నిధులపై చర్చ చేయాలి. ఆ నిధులను ఇతర పథకాలకు మళ్లించడం జరిగితే వాటిపైనా చర్చించాలి. ప్రజలను మోసం చేస్తూ ఎంతకాలం ఇలా పరస్పర విమర్శలు చేసుకోవడం తగదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తోంది. ఎంపిలు కూడా చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేక పోవడంతో కేంద్రం కూడా ఉదాసీనంగా ఉంటోంది. ప్రధాని మోడీ తన ప్రసంగంలో అనేకానేక అంశాలను ప్రస్తావించారు. అందులో సత్యాలు, అర్ధసత్యాలు కూడా ఉన్నాయి. సమస్యలపై చర్చ ద్వారా వీటిని ఎండగట్టవచ్చు. బడ్జెట్ సమావేశాలు మున్ముందు రాబోతున్నాయి. ఈ సమయంలో కూడా చర్చ చేయవచ్చు. అలాగే ఆర్థికరంగాన్ని దివాళా తీయిస్తున్నా నగదు బదిలీ పథకాల ను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, నీట్ అవినీతి వంటివన్నీ చర్చకు అర్హమైన అంశాలే. అయితే వీటిపై చర్చ సాగాలి. ఎలాచేస్తే చర్చకు వస్తుందో పార్లమెంట్ సబ్యులు తెలుసుకోవాలి. గోల చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు. రాజకీయ లబ్ది నెరవేరదు కూడా. అందువల్ల బలమైన విపక్షం బలహీనమైన పనులు చేయరాదు. గోలచేయడ మానుకోవాలి. పార్లమెంటును సద్వినియోగం చేసుకోవాలి. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారు.

## ఎపికి అన్నివిధాలుగా అండ దక్కాలి

- **గతంలో లాగా దాటవేత ధోరణి పనికిరాదు**
- **సమస్యలపై గట్టిగానే బాబు నిలదీయాలి**

అమరావతి,జూలై3 (అక్షరంన్యూస్)

ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థికలోటు భర్తీ గురించి ప్రధాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. సిఎం చంద్రబాబు ఇప్పుడు ఈ సమస్యలను గట్టిగానే ప్రస్తావించాల్సి ఉంటుంది. ఢిల్లీ పర్యటనలో సమస్యలను గట్టిగానే చెప్పగలగాలి. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేతకు కూడా కేంద్రం ప్రకటించడం లేదు. విశాఖ ఉక్కు కార్మికులకు భరోసా ఇవ్వలేక పోతోంది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడడంలేదు. విశాఖ ఉద్యమాన్ని రాజకీయ కోణంలో ఆడుకోవడం తప్ప కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే సత్తా కూడా కానరావడం లేదు. ఇకపోతే దేశంలో అనేక అవకతవకలు సాగుతున్నాయి. ప్రజలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఉపాధి కోసం విదేశాల బాట పట్టారు. నిత్యం నరక అనుభవిస్తున్నా సమస్యలపై మోడీ చిత్తశుద్ది ప్రకటించడం లేదు. మోడీ సొంత ఎజెండాతో పోతున్నారే తప్ప దేశం ఎజెండాను భుజాన వేసుకోవడం లేదు. ఎన్నికల్లో గెలవడం ఎలా అన్న పద్దతి పోవాలి. ఎల్‌ఐసి, విశాఖ ఉక్కుల ప్రైవేటీకరణలపైనా చర్చించాలి. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించే అవకావం విపక్షాలకు ఇవ్వాలి. పార్లమెంటు ప్రజల కోసం అన్న విషయం మరవరాదు. అధికారంలో ఉన్నామన్న ధీమాలో తమకు సంబంధించిన వ్యవహారంగా చూడరాదు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. ధరల పెరుగుదల అందనంతగా ఉంది. విద్యుత్, సాగునీటి రంగాలు దుర్భరంగా ఉన్నాయి. వ్యవసాయ రంగం కుదేలవుతోంది. అలాగేపంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. వీటిని అధిగమించేందుకు తీసుకునే నిర్ణయాలపై పార్లమెంటులో చర్చించాలి. అప్పుడే సమగ్రమైన చర్చ ద్వారా సమస్యకు పరిష్కారం దక్కగలదు. ఈ సమస్యలపై ఈ సమావేశాల్లో ఏ మేరకు చర్చ చేస్తారన్నది ప్రజలు కూడా గమనించాలి. పాలకుల తీరును గమనించి అప్రమత్తంగా ఉండకుంటే మనకే మోసం అని గుర్తించాలి. ఈ క్రమంలో చంద్రబాబు గతానికి భిన్నంగా విభజన సమస్యలపై గట్టిగా పట్టుబట్టాలి. ఎపి ఆర్థికంగా గట్టెక్కేందుకు అవసరమైన ప్రతిపాదనలను కేందరం ముందుంచాలి.

# భవిష్యత్ తరాలకు మంచి చేయాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి..





- **రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ**
- **మనిషి మనుగడ కు పచ్చదనం ఎంతో ముఖ్యం..**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ఖమ్మం/ తల్లాడ జూలై 3 (అక్షరంన్యూస్)

భవిష్యత్ తరాలకు మంచి చేయాలంటే,

మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సత్తుపల్లి మండలం గొల్లగూడెం లో వన మహోత్సవం లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అటవీశాఖచే గొల్లగూడెం లోని అటవీ భూమిలో 33320 మొక్కలు నాటే కార్యక్రమం మంత్రులు చేపట్టారు. అనంతరం అటవీశాఖచే ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల స్టాల్, ఫోటో ప్రదర్శనను మంత్రులు తిలకించారు.

అనంతరం మంత్రులు సత్తుపల్లి లోని జలగం వెంగళరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల చేరుకొని, వనమహోత్సవం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి మాట్లాడుతూ, మనిషి మనుగడ కు పచ్చదనం ఎంతో ముఖ్యమని అన్నారు. ఆరోగ్యంగా పూర్వం వందేళ్లు బ్రతికారంటే దానికి చెట్లే కారణమన్నారు. మొక్క నుండి చెట్టు వరకు మనిషికి ఎంతో అవసరమైనదని ఆయన తెలిపారు. పచ్చదనం గొప్పతనం ప్రతిఒక్కరికి తెలియాలన్నారు. పచ్చదనం లోకి వెళ్తే, ఒత్తిడికి దూరమై ప్రశాంతత చేకూరుతుందన్నారు. మొక్క నుండి చెట్టుకు ఎదగాలంటే ఎంతో శ్రమ అవసరమని, అదే చెట్టును నరకాలంటే ఒక్క క్షణం చాలని ఆయన అన్నారు. పచ్చని చెట్లను పెంచితే తప్ప, మనిషికి మనుగడ లేదని మంత్రి అన్నారు. ఒక్కో వ్యక్తి ఒక మొక్క నాటి, సంరక్షించాలని, వారు పది మందికి మొక్కలు నాటాలనే సంకల్పం కల్పిస్తే, వన మహోత్సవం విజయవంతం అవుతుందని అన్నారు. గడచిన 20 సంవత్సరాలుగా ఆశ ఫౌండేషన్ పేరుతో చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాలు అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, అన్ని కులాలు, మతాల సమతుల్యత పాటిస్తూ అభివృద్ధిపథంలో పయనిస్తోందని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలన్నారు. ఇండ్లు, అభివృద్ధి పనులకు పెద్ద పెద్ద వృక్షాలు తొలగిస్తున్నామని, చల్లని నీడనిచ్చే చెట్లు కనుమరుగు అవుతున్నాయని అన్నారు. 1959 లో కేంద్రమంత్రి కెఎం. మున్షి వనమహోత్సవానికి నాంది పలికారని, ఇప్పుడు మనకు వజ్రోత్సవ వన మహోత్సవ కార్యక్రమమని ఆమె అన్నారు. రాష్ట్రంలో 20 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకొని, ప్రతి జిల్లాకు ఒక లక్ష్యం పెట్టినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో 14 వేల నర్సరీల్లో 22 కోట్ల మొక్కలను సిద్ధం చేశామన్నారు. ప్రతి శాఖకు లక్ష్యం మేరకు మొక్కలు నాటుటకు ఏర్పాట్లు చేశామన్నారు. మొక్కను నాటి, సంరక్షిస్తే జీవితకాలం ఆక్సిజన్ తోపాటు, పండ్లు, ఫలాలు అందిస్తామన్నారు. ఇండ్లలో అడిగిన మొక్కను ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో ఇంటిముందు మల్లె, జాజి పూల పండిల్లు ఉండేవని, వాకిట్లో ముగ్గులు వేసేవారని,పండుగ వచ్చిందంటే పల్లెల్లో శోభ వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అన్నారు. మన ఇల్లు ఒక్కటే బాగుంటే సరిపోదని, సమాజం, గ్రామం బాగుండాలని అన్నారు. ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. అంగన్వాడీ, ఆశాలు, అటవీశాఖ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి, గ్రామ గ్రామాన మొక్కలు నాటాలని అన్నారు. అడవుల్లో ఉన్న కోతులు బయటకు రాకుండా, అడవుల్లోపల ఫలాలను ఇచ్చే మొక్కలు నాటాలని, వీటితో కోతులు బయటకు రాకుండా ఉండడంతో పాటు, గిరిజనులకు లబ్ది చేకూరుతుందని మంత్రి అన్నారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గాలన్నా, పర్యావరణ పరిరక్షణ జరగాలన్న మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమని ఆమె అన్నారు. పిల్లలు పెరిగితే ఎంత ఆనందం ఉంటుందో, మొక్కలు పెరిగితే అంతే ఆనందంగా ఉంటుందన్నారు. మొక్కలను కాపాడాలని, సమాజాన్ని, సొసైటీని కాపాడుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంతమని, వాతావరణ కాలుష్యం ఎంతో ఉంటుందని అన్నారు. గ్లోబల్ వార్మింగ్ పెరిగితే వర్షాలు పడవని, పంటలు పండక, ఆహార కొరత ఏర్పడుతుందని అన్నారు. మొక్కలు పెంచితేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని అన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్క నాటాలని, నాటిన మొక్కను సంరక్షించాలని అన్నారు. మొక్కలు పెంచడం పిల్లలకు చిన్నతనం నుండే అలవాటు చేయాలన్నారు. వన మహోత్సవం కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ఇది ప్రతిఒక్కరి కార్యక్రమమని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు ఏ సందర్భమైనా మొక్క నాటాలన్నారు. వనాలు పెంచాలని, ఉన్న వనాలను కాపాడుకోవాలని ఆమె తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి మొక్కలు నాటుతున్నట్లు ఆమె అన్నారు. కోనసీమ పచ్చదనానికి ఎంతగా ప్రాముఖ్యత పొందిందో, తెలంగాణా కోనసీమలా అంతే ప్రాముఖ్యత పొందాలన్నారు.

అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులకు కళాశాల, పాఠశాలల విద్యార్థులు జాతీయపతాకం చేతబూని స్వాగతం పలికారు. ఎన్ సిసి విద్యార్థులు స్వాగతం పలుకగా, కొమ్ముడోలు కళాకారులు నృత్యంతో అలరించారు. పచ్చ పచ్చని పల్లె పాటకు పాఠశాల విద్యార్థినులు వేసిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది.

అనంతరం వనమహోత్సవం పై అవగాహనకు చేపట్టిన ర్యాలీని మంత్రులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, సైన్స్, టెక్నాలజీ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి అహ్మద్ నదీమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, సత్తుపల్లి బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ కె. మహేష్, ప్రకృతి కవి జయరాజ్, మట్టా దయానంద్, మువ్వా విజయ్ బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారత క్రికెట్‌లో ఇక కొత్త రక్తం

## మరింత బలోపేతానికి ఇదే సమయం



న్యూఢిల్లీ,జూలై3(అక్షరంన్యూస్)

భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం పటిష్టంగా ఉంది. మహిళా జట్టు సహితం పటిష్టంగా ఉండడం విశేషం. యువ క్రికెటర్ల రాకతో ఇప్పుడు బలమైన జట్టుగా ప్రపంచంలో నిలిచింది. ఇటీవలి టీ ట్వంటీ వరల్డ్ కప్ గెలవడంతో ఇది నిరూపితం అయ్యింది. ఇప్పుడు దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, కోహ్లీలు తప్పుకోనుండడంతో కొత్తవారికి మంచి అవకాశం వచ్చే ఛాన్ వచ్చింది. ధోనీ కూడా ఇప్పటికే తప్పుకున్నారు. ఈ ముగ్గురు దిగ్గజాల స్థానాన్ని భర్తీ చేసేందుకు కొత్త కుర్రాల్లు పోరాటపటిమను కనబర్చాలి. గతేడాది ప్రపంచ కప్ అందినట్టే అంది అందకుండా పోయింది. ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో చిత్తుకాక తప్పలేదు. అద్భుతమైన ఆటతీరు, ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం చేజారిపోకూడదన్న కసి, తీవ్రమైన ఒత్తిళ్లలోసైతం చక్కటి మనోనిబ్బరాన్ని ప్రదర్శించగల ఆటగాళ్ల పరిణతి భారత్‌ను రెండోసారి పొట్టి క్రికెట్‌లో జగజ్జేతగా నిలిపాయి. టి-20 ప్రపంచకప్‌లో భారత్ చిరస్మరణీయమైన విజయం సాధించింది. ఏడు నెలల క్రితం వన్డే ప్రపంచకప్‌లో వరుస విజయాలతో ఫైనల్‌కు చేరుకుని, కంగారూల చేతిలో పరాజయం పాలైన బాధ నుంచి కోలుకుని, ఈ టోర్నీలో టీమిండియా అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించింది. భారత జట్టు కోచ్ రాహుల్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్‌కోహ్లీ, రవీంద్ర జడేజా టి-20 నుంచి నిష్క్రమణకు ఇదే మంచి తరుణంగా భావించి రిటైర్మెంట్ ప్రకటించారు. సాధారణ, అద్భుత విజయాలెన్నో సాధించినా? విశ్వవిజేతగా నిలవడం ఎప్పుడూ ప్రత్యేకమే. 1983లో కపిల్‌దేవ్ నేతృత్వంలో వన్డే ప్రపంచకప్, మహేంద్రసింగ్ ధోనీ నాయకత్వంలో 2007లో టి-20లలో, 2011లో వన్డేల్లోనూ ప్రపంచ ఛాంపియన్‌గా భారత్ నిలిచింది. 2013లో ఇంగ్లండ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీతో ఆ కొరత కూడా తీరింది. 37 ఏళ్ల వయసులో అత్యధిక వయసున్న కెప్టెన్‌గా టి-20 ట్రోఫీని సాధించిన రోహిత్ శర్మ భారత్‌కు ప్రపంచ కప్ అందించిన మేటి కెప్టెన్లు కపిల్, ధోనీ సరసన చేరాడు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ మంచి ఫామ్‌లో ఉన్నా .. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో భంగపాటుకు గురైంది. కెప్టెన్‌గానే కాకుండా, ఆటగాడిగానూ రోహిత్ శర్మ జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరించాడు. అద్భుత ఆటగాడు విరాట్ కోహ్లీ ఈ టోర్నీలో వరుస మ్యాచ్‌ల్లో విఫలమైనా, కీలకమైన మ్యాచ్‌లో అత్యుత్తమ ఆటతీరు కనబరిచాడు. 76 పరుగులు చేసి భారత్ విజయానికి గట్టి పునాది వేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుని తన 14 ఏళ్ల టి-20 కెరీర్‌కు తుది వీడ్కోలు పలికాడు. ఘోర రోడ్డు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన రిషబ్ పంత్ మునుపటి స్థాయిలో బ్యాటింగ్‌లో, కీపింగ్‌లో తన సత్తా చాటాడు. జస్ప్రీత్ బూమ్రా ఫైనల్లోనూ ప్రత్యర్థులను తన బంతులతో బెంబేలెత్తించాడు. బౌండరీ దాటుతున్న బంతిని చేజిక్కించుకుని ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌ను అవుట్ చేసిన సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ క్యాచ్ ఆటను మలుపు తిప్పింది. అద్భుత ఆటగాళ్లు రోహిత్, కోహ్లీల వెలితిని యువ ఆటగాళ్లు భర్తీ చేసి మరిన్ని విజయాలను చేకూర్చడానికి ఇదే మంచి అవకాశం. ఈ ఇద్దరు తప్పుకోవడంతో కొత్త రక్తం ఎక్కించడానికి అవకాశం వచ్చింది. ఇదో సవాల్‌గా భారత్ క్రికెట్ మరింత బలంగా తయారు కావాల్సి ఉంది.

## విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన సిఐ తులసీధర్



హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

ఈ మధ్యకాలంలో ప్రజలు ఎన్నో సైబర్ మోసాలను గురౌవుతున్నారని, డబ్బు ఆశ చూపించి, మన దగ్గర ఉన్న నగదు నగలను కాజేస్తున్నారని కడియం సిఐ బి తులసీధర్ అన్నారు. బుధవారం కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాశకు పోవద్దని మోసాలకు గురి కావద్దని విద్యార్థులను హెచ్చరించారు. యాప్స్, గేమ్స్ ద్వారా జరుగుతున్న మోసాలను విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు ఉపాధ్యాయుడు గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి లోన్ యాప్ మోసానికి గురై తన ప్రాణాలు పోగొట్టుకున్నాడని, మీ తల్లిదండ్రుల బ్యాంక్ నెంబర్లను ఆన్లైన్లో ఎవరికి పంపించవద్దని, ఎటువంటి లావాదేవీలు జరపవద్దని తెలియజేశారు. ఉపాధ్యాయినీ ఉపాద్యాయులు సువర్ణవేణి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.


## వీరవాసరం గ్రామపంచాయతీ లో, గ్రామసభ నిర్వహించారు. ..



హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

వీరవాసరంమండలం ,వీరవాసరం గ్రామం లో పంచాయతీ లో గ్రామ సభ నిర్వహి ంచారు ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన వీరవాసం సర్పంచిగా మంగతాయారు. ఈ ,ఓ ,పి ఆర్ ,డి. పార్థసారథి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సభ ప్రారంభం ప్రశ్నల వర్షం తో సాగింది పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ముందుగా, గుత్తుల కృష్ణ మాట్లాడుతూ. ఎన్నో ఏళ్లగా వీరవాసరం హిందూ స్మశానం పరిసర ప్రాంతాల అధ్వానంగా తయారయిందని చెత్త సదారం మలవిసర్జన పందుల స్వేర విహారం మొదలగు వాటితో హిందూ స్మశానం అధ్వానంగా తయారైందని ఈ యొక్క స్థితిని శుభ్రం చేయండి అని ఎన్నోసార్లు పంచాయతీని అడగగా ఏ మాత్రం పట్టించుకోలేదని గతంలో విక్టోరి మహారాణి సర్పంచ్ గా పనిచేస్తున్న టైం లో ఆమె స్మశాన చుట్టూరు ప్రహరీ నిర్మించడం జరిగిందని. ఇప్పటివరకు ఏమి స్మశాన అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుత సర్పంచి నీ అడగగా అడగ గా ఇప్పుడిప్పుడే పంచాయతీలు లైట్లు వేశారని ఆయన తెలియజేశారు. బిజెపి నాయకులు వెంద్ర దివాకర్ మాట్లాడుతూ కొన్నిచోట్ల రోడ్డు వేసే దగ్గర కల్వర్టులు నిర్మించడం లేదని దానివల్ల వర్షపు మురుగునీరు పారుదలు లేక ఎక్కడికి అక్కడే వాటర్ నిలబడిపోవడం వల్ల వర్షాకాలము అనేక వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని అటువంటి పరిస్థితులు లేకుండా పూర్తి కల్వర్టులు నిర్మించిన తర్వాత రోడ్లు వేయవలసిందిగా ఆయన ఈవోపీఆర్డిని కోరారు. అదేవిధంగా వీరవాసరం తూర్పు చెరువు కొట్టిన మంచినీటి చెరువు పరిశుభ్రము లేక అనేక చెత్తాచెదారం అక్కడే నైట్ పూట మలవిసర్జన జరుగుతుందని అదేవిధంగా బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ లో వెంటనే తొలగించాలని ఆయన ఈవోపీఆర్డిని పార్థసారథి కోరారు. ఆయన వెంటనే బదిలీస్తూ ఎక్కడెక్కడ ఏ సమస్యలున్న వెంటనే వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆటో స్టాండ్ విషయానికొస్తే మండల. ఎస్సై, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధించిన అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి వారితో చర్చించి ఆటో స్టాండ్ పై చర్యలు తీసుకుంటామని ఆయన ఫిర్యాదుదారులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది. వీఆర్వో సత్యనారాయణ. మొదలవ్వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు.. ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి



హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

పట్టణంలోని ప్రభుత్వ కేహెచ్ డిగ్రీ కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని, అదేవిధంగా కళాశాలలో కూడా దరఖాస్తు చేసుకోవడానికి ఏర్పాట్లు కూడా పూర్తి చేశామని తెలిపారు. ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 11 నుంచి 15 వరకు నచ్చిన కోర్సులకు ప్రవేశాలకు ఐచికంగా ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని డిగ్రీలో చేరి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. అదేవిధంగా మా కళాశాలలో ఎన్సిసి సి, ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత, స్పోర్ట్స్ విభాగము, కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సులు కూడా ఉంటాయని తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యా బోధన ఉంటుందని తెలిపారు.

## సర్వేల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలో శ్రావణ్ జువెలరీస్ వారి సౌజన్యంతో శ్రీ బాలాజీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 100 వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాచకొండ శ్రవణ్ కుమార్ చారి,డాక్టర్ గురుకృష్ణ, డాక్టర్ దివ్య దేవి,తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకి, అధికారులు ప్రతీ రోజూ సా.3 నుంచి సా.4 గంటల వరకు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ పి. ప్రశాంతి



హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

కార్యాలయ పని దినాలలో కలెక్టరేట్ నందు ప్రతి రోజు సా.3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండడం జరుగుతుందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.

ఆ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు, ముఖ్యమైన అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వ అధికారులకి అందుబాటులో ఉండడం జరుగుతుందని తెలియచేశారు. కావున ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలని కలెక్టర్ కోరారు.

## రాజధాని నిర్మాణానికి వికలాంగులాండు పింఛన్ విరాళం



హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలంలోని బెల్లంపూడి గ్రామ శివారు తాడాల వారి పాలెం కు చెందిన యర్రంశెట్టి వెంకటేశ్వరరావు అనే దివ్యాంగుడు జూలై నెలకుగాను తాను పొందిన రూ.6,000 పెన్షన్ సొమ్మును అమరావతి రాజధాని నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని చెక్కు రూపంలో పి. గన్నవరంలోని క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కు అందజేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణం కోసం దివ్యాంగుడైన వెంకటేశ్వరరావు చూపిన ఔదార్యాన్ని ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వర రావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, మండల అధ్యక్షులు సాదనాల జేడి, పోలిశెట్టి రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆదిమూలం వెంకటేశ్వరరావు, నాయకులు తాటికాయల శ్రీనివాస రావు, కోట రాజేంద్రప్రసాద్, యర్రంశెట్టి వీరస్వామి, తాటికాయలు బాబ్జి, కర్రి బాబు రావు, షేక్ దొరబాబు, చుట్టగుల్ల కిషోర్, పాల్గొన్నారు.

## వార్డు సమస్యల మీద మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం-కాంగ్రెస్ కౌన్సిలర్స్

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

01-07-2024 న అత్యవసర సమావేశం లో పొందపరిచిన సిల్టు వర్క్ తో పాటు గత ప్రభుత్వంలో వర్కులకు ప్రాధాన్యత ఇవ్వని వార్డులలో వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని అత్యవసర పనులను గుర్తించి ( మురికి కాలువల నిర్మాణం మరియు గుంతలు పడిన రోడ్లు, వీధిదీపాలు,పరిశుధ్యపనులు, వాటర్ పైపులైన్లను, కోతులు మరియు కుక్కల నివారణ చర్యలు ) సకాలంలో పూర్తి చేయుటకు సహకరించి అదేవిదంగా ఈ వర్షాకాలం లో దోమల బారిన పడి ప్రజలకు విషజ్వరాలు వస్తునందున ముందస్తుగా దోమల నివారణ చర్యలను త్వరితగతిన తీసుకునేవిదంగా అన్నీ సమస్యలను ఎజెండా లో పొందు పరిచి కౌన్సిలర్స్ సమావేశం నిర్వహించ వలసిందిగా కోరడమైనది..ఈ కార్యక్రమం లో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,ముదిరెడ్డి నర్సిరెడ్డి, గంధం రామకృష్ణ, క్రికెటర్ జానీ, జావీద్, పందిరి అనిత, మొయిజ్ భాయ్,చల్ల వెంకన్న, వార్డు ఇంచార్జ్ లు గోదాల జానికిరామ్ రెడ్డి, శ్రీనివాస్, అబ్దుల్లా, బెజ్జం నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కోదాటి అనిల్ పాల్గొన్నారు..

## పదవి విరమణ సందర్భంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

పదవి విరమణ చేసిన సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్లను సన్మానించిన మహ్మదాబాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు ప్రముఖ రెడ్డి.

## ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం

**ఐదేండ్లు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు**

**నారాయణపూర్ ఎంపిపి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి**

**జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్**

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం రావడం తన అదృష్టమని రాజకీయాలు కొత్త అయినప్పటికీ ఆడబిడ్డగా ఆదరించిన ప్రజలకు పరిపాలనలో సహకరించిన అధికారులకు నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి

కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపురం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీల పదవీకాలం నేటితో ముగియనుండడంతో బుధవారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ వీడ్కోలు సమావేశంలో మండల పరిషత్ అధికారులు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు హాజరై ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుత్త ఉమాదేవి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ తన వెంట ఉన్న ప్రజానీకానికి సహకరించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ముందు ఎన్నడు జరగని అభివృద్ధి తన హయాంలో జరగడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్తు అధికారులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన దత్తాయపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు ద్యానబోయిన నరేష్ ముదిరాజ్ జన్మది నోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా నరేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్,యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేశ్ యాదవ్,బీర్ల ఐలన్న వ్యక్తి గత సహాయకులు సురేష్,బలరాం,శ్రీకాంత్ నాయకులు ధ్యాన బోయిన పోచయ్య, పెద్దప్రసాద్,చిన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాక ప్రభుత్వ పాఠశాల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పుట్టపాక గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో గుర్తుతెలియని వ్యక్తులు బీరువా పగలగొట్టి పిల్లలు దాచుకున్న కొంత డబ్బులు ఎత్తుకెళ్లారు. క్లాస్ రూమ్ లో ఉన్న మూడు ఫ్యాన్లను విరగొట్టినారు. ఇంతకుముందు కూడా ఎల్ఈడి సోలార్ లైట్స్ పలగొట్టినారు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మద్యం త్రాగడానికి అడ్డా మారింది బడిలో మద్యం సేవించి సీసాలని పలగొడుతున్నారు. చదువుకునే స్కూల్ పిల్లలకు గాజు పెంకులు గుచ్చుకొని చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలను తీసుకువాలి అని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కళాకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్**

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారుల డిమాండ్ల అమలు కోసం బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా జరిగింది. చెక్క వెంకటేష్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో వందల సంఖ్యలో గ్రామీణ కళాకారులు ఏర్పాటయ్యారని గ్రామాలలో పలు కార్యక్రమాలకు ఇట్టి కళాకారులు పాల్గొంటున్నారని వృద్ధ కళాకారులు కోలాట కళాకారులు మహిళలు పురుషులు కలను ఉపాధిగా ఎంచుకొని పలు రకాల పండుగలకు ఉపయోగపడుతున్నారని ఇట్టి కళాకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాకారుల కోసం ఉచిత ప్రయాణం బస్సు పాస్ లు ఇవ్వాలని నెల పెన్షన్ 4వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామలలో నిరుపేదలుగా ఉన్న కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కోరారు మన జిల్లాలో ఉన్న ప్రముఖ దేవాలయం యాదాద్రిలో ప్రతిరోజు జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామీణ కళాకారులకు తగినంత ప్రాధాన్యత ఇచ్చి వారి కళారూపాలను ప్రదర్శన చేయుటకు అనుమతి ఇవ్వాలని అదే సందర్భంలో యాదాద్రి దేవాలయంలో కళాకారులకు ఉపాధి అవకాశాలు సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు

తదనంతరం జిల్లా అధికారి నాగేశ్వరరావు చారి గారికి

డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది వారు కలెక్టర్ గారితో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి అమలు పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శంకర్, కళాకారులు జి.ఎలేంద్ర,కళ్లెపు అండాలు,డి.సరిత,మణెమ్మ,కే.అండాలు,సిహెచ్.కవిత, చిలుకు పార్తమ్మ, కంతి మహేంద్ర, రేణుక,ఎన్.ఏ.కిష్టమ్మ,పి.వసంత తో పాటు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్ మోర్చా దళిత మోర్చా మండల కమిటీ ఎన్నిక

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

మునుగోడు మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో బుధవారం జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు ఖమ్మంపాటి భూపాల్ ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా కమిటీ వేయడం జరిగింది. బిజెపి కార్యాలయంలో దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య ఆధ్వర్యంలో దళిత మోర్చా కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్లా జానయ్య, దర్శనం వేణు, బుడిగ అశోక్ తదితరులు పాల్గొన్నారు...

## క్రికెట్ అకాడమీని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని రాయిగిరిలో బుధవారం వినయ్ క్రికెట్ అకాడమీని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీర్ల ఐలయ్యను నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి క్రికెట్ అకాడమీని ప్రారంభించారు. ఆయన క్రికెట్ అకాడమీ యువకులతో కలిసి క్రికెట్ ఆడడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ అకాడమీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చౌటుప్పల్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం

హైదరాబాద్, జూలై 03 (అక్షరంన్యూస్)

:పిఎసిఎస్ చౌటుప్పల ప్రత్యేక సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారులు ఏడిఏ దేవి సింగ్,ఎంఏఓ ముత్యాల నాగరాజు, కోపరేటివ్ ఎస్ఐ శైలజహాజరయ్యారు. ఈ సమావేశంలో రైతుబంధుకు 10 ఎకరాల పైబడిన వారికి ఇవ్వాలని మరియు సాగుకు యోగ్యమైన భూమిని ఇవ్వాలని,ఆదాయ పన్ను,జిఎస్టి,రేషన్ కార్డులతో సంబంధం లేకుండా వ్యవసాయ పంటలు సాగు చేసే ప్రతి రైతుకు రైతుబంధు ఇవ్వాలని సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశానికి సంఘ ఉపాధ్యక్షులు చెన్నగొని అంజయ్య గౌడ్,డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి,పబ్బతి వెంకటేశం,దొడ్డి శ్రీశైలం,పానుగోతు సూర,మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురకంటి సంజీవరెడ్డి,మాజీ ఎంపీటీసీ బూరుగు రామకృష్ణారెడ్డి,ఢిల్లీ మాధవ రెడ్డి, గుండెబోయిన వెంకటేశం గంగాదేవి సైదులు,పల్లె మధు కృష్ణ,దేప మల్లారెడ్డి, చీరిక అలివేలు, కే.వెంకట్రాంరెడ్డి,ఏం. పాపిరెడ్డి,బి. యాదగిరి, యు.రమేష్ మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## మోక్షజ్ఞ ఎంట్రీ కోసం వెయిటింగ్




నందమూరి కుటుంబం నుంచి మరో వారసుడి తెర ప్రవేశం ఖాయమైనట్టే. అగ్ర కథానాయకుడు బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఈ ఏడాదే కెమెరా ముందుకొస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ఆ సంకేతాలిచ్చారు బాలకృష్ణ. ప్రస్తుతం మోక్షజ్ఞ అందుకు సంబంధించిన సన్నాహాల్లోనే ఉన్నట్టు తెలుస్తోంది. తాజాగా ఆయన ఓ ఫొటోషూట్‌లో పాల్గొనగా, అందులోని కొన్ని లుక్స్ బయటికొచ్చాయి. అప్పటినుంచి సామాజిక మాధ్యమాల్లో మోక్షజ్ఞ తెర ప్రవేశంపై ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. పలువురు యువ దర్శకులు ఆయన కోసం కథలు సిద్ధం చేసినట్టు సమాచారం. అందులో 'హను-మాన్' ఫేమ్ ప్రశాంత్ వర్మ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మరి బాలకృష్ణ ఎవరి కథకు పచ్చజెండా ఊపుతారు? మోక్షజ్ఞ ఎవరి దర్శకత్వంలో తెరకు పరిచయం అవుతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## తంగలాన్ నుంచి భయపెట్టే ట్రైలర్



చియాన్ విక్రమ్, పా.రంజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'తంగలాన్' చిత్రం నుంచి త్వరలోనే ప్రతి ఒక్కరినీ భయపెట్టే అద్భుతమైన ట్రైలర్ రాబోతుందని ఆ చిత్ర సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పూర్తయిందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు జీవీ ప్రకాష్ కుమార్ తన ఎక్స్ హ్యాండిల్‌లోరీసెంట్‌గా ఓ ట్వీట్ చేశారు. తంగలాన్' బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కంపోజింగ్ పూర్తయింది. ఈ సినిమాకు నా బెస్ట్ ఎఫర్ట్ చేశాను. ఈ అద్భుతమైన చిత్రం కోసం ఎదురు చూస్తున్నా. ప్రేక్షకులను విస్మయానికి గురిచేసే భయంకరమైన, అద్భుతమైన ట్రైలర్ త్వరలోనే విడుదల కానుంది. భారతీయ చిత్రపరిశ్రమ ఈ సినిమా కోసం అమితాసక్తితో ఎదురు చూస్తుంది' అని జీవీ ప్రకాష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సినిమాలో చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్ , పశుపతి తదితరులు నటించారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో పీరియాడికల్ ఫిల్మ్‌గా ఈ సినిమాను దర్శకుడు పా.రంజిత్ రూపొందించారు. చాలాకాలం క్రితమే షూటింగ్ పూర్తి చేసుకున్నప్పటికీ పలు కారణాల వల్ల సినిమా విడుదలలో జాప్యం నెలకొంది. చివరకు ఆగస్టు 15న ఈ చిత్రాన్ని విడుదల చేసేలా దర్శక నిర్మాతలు ఎ÷-లాన్ చేశారు

## ఇండియన్-2 విడుదల కోసం ఆసక్తి




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీతో పాటు గ్లోబల్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఇండియన్ 2 కమల్‌హాసన్-శంకర్ కాంబోలో భారతీయుడుకు సీక్వెల్‌గా వస్తోంది. జులై 12న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా మారిపోయింది కమల్ హాసన్ టీం. ఇటీవలే రిలీజ్ చేసిన ట్రైలర్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.రిలీజ్‌కు ముందే మరో క్రేజీ వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇండియన్ 2 ఐమ్యాక్స్ వెర్షన్‌లో కూడా సందడి చేయనుంది. తాజా సమాచారం ప్రకారం సింగపూర్‌లో ఈ వెర్షన్ అందుబాటులో ఉండనుంది. కమల్ హాసన్ అభిమానులకు ఇక విజువల్ ట్రీట్ పక్కా అని ఈ వార్త చెప్పకనే చెబుతోంది. కమల్ హాసన్‌కు ప్రపంచవ్యాప్తంగా ఏ రేంజ్‌లో ఫాలోయింగ్ ఉందో ఈ అప్‌డేట్ మరోసారి చెప్పకనే చెబుతోంది. మరి ఇండియాలో కూడా ఐమాక్స్ వెర్షన్ రిలీజ్ చేస్తారా.. అనేది తెలియాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే ఇండియన్ 2 నుంచి లాంఛ్ చేసిన గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు.

# వెట్రిమారన్ సినిమాలో రుహానీ శర్మ



రీసెంట్ గా స్టార్ అనే తమిళ సినిమాతో హిట్ కొట్టిన కెవిన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'మాస్క్' . దిగ్గజ దర్శకుడు వెట్రిమారన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఆండ్రియా నెగెటివ్ రోల్‌లో కీలక పాత్ర పోషిస్తుండగా. హీరోయిన్‌గా రుహానీ శర్మ ను ఎంపిక చేశారు. ఈ చిత్రం ద్వారా విక్రమన్ అశోక్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ప్రస్తుతం తెలుగు, హిందీ చిత్రాల్లో బిజీగా ఉన్న రుహానీ శర్మ ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో ఓ పోస్టు చేసింది. నేను తమిళ పరిశ్రమలో అడుగు పెట్టడానికి ఇలాంటి మంచి చిత్రంలో అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంది. తొలి చిత్రమే వెట్రీమారన్ వంటి దర్శకుడి చిత్రంలో చేయడం కలలా ఉందని తెలిపింది. ఈ సందర్భంగా షూటింగ్ స్పాట్ ఫొటోలను షేర్ చేసింది. రుహానీ శర్మ .. తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట్ , నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంధవ్, ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగనీతులు,మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకుమించి అనేలా అంగంగా ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించడం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహానీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. నిత్యం తను పాల్గొనే ఫొటో షూట్లతో పాటు, విహారయాత్రల ఫొటోలను, షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రను దూరం చేస్తోంది.

## వెంకీతో తెర పంచుకుంటున్న ఐశ్వర్య



టాలీవుడ్ సీనియర్ నటుడు విక్టరీ వెంకటేశ్ స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. దీంతో వీరిద్దరి కాంబినేషన్‌లో మరో చిత్రం రాబోతుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ చిత్రం కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానుంది. ఈ సినిమా నేడు పూజ కార్యక్రమాలు జరుపుకుంటుండగా.. మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికలుగా మీనాక్షి చౌదరితో పాటు ఐశ్వర్య రాజేష్ నటించబోతున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరితో పాటు ఐశ్వర్య రాజేష్‌ల ఫస్ట్ లుక్‌లను పంచుకుంది. ఇక ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీలో ఐశ్వర్య రాజేష్ వెంకటేశ్ భార్యగా నటించనున్నట్లు తెలుస్తుంది.

# క్రీడోదయం

# భారత జట్టుకు ఎంపికవ్వగానే శుభ్‌మన్ గిల్ ఫోన్ చేశాడు



జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేసిన భారత జట్టులో సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మకు చోటు దక్కింది. ఐపీఎల్ 2024 సంచలన ప్రదర్శన నేపథ్యంలో అతనికి సెలెక్టర్లకు అవకాశం కల్పించారు. అయితే టీమిండియాకు సెలెక్ట్ అయిన వెంటనే శుభ్‌మన్ గిల్ తనకు ఫోన్ చేశాడని తాజాగా అభిషేక్ శర్మ వెల్లడించాడు. తన కంటే ముందే తన తల్లిదండ్రులు మీడియాకు ఇంటర్వ్యూలు చూసి సంతోషంగా ఫీలయ్యానని చెప్పాడు. 'భారత జట్టుకు ఎంపికవ్వగానే శుభ్‌మన్ గిల్ నాకు కాల్ చేశాడు. చాలా సంతోషంగా అనిపించింది. నా ఇంటర్వ్యూ కన్నా ముందే మా తల్లిదండ్రులు ఇంటర్వ్యూ ఇచ్చారు. చాలా గర్వంగా ఉంది. నేను క్రికెట్ ఆడటం మొదలు పెట్టిన రోజే టీమిండియాకు ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. కష్టపడితే అవకాశం దక్కుతుందని భావించాను. అయితే స్వదేశంలోనే అంతర్జాతీయ అరంగేట్ర చేస్తాను అనుకున్నాను. కానీ జింబాబ్వే పర్యటనలో అవకాశం వచ్చింది. ఇదో రీయూనియన్‌లా అనిపిస్తోంది.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు. అభిషేక్ శర్మతో పాటు ఐపీఎల్‌లో సత్తా చాటిన ఆటగాళ్లకు జింబాబ్వే పర్యటనకు ఎంపికయ్యారు. ఐపీఎల్ 2024 సీజన్‌లో అభిషేక్ శర్మ 16 మ్యాచ్‌ల్లో 32.27 సగటుతో 484 పరుగులు చేశాడు. ఇందులో 3 హాఫ్ సెంచరీలు ఉండగా.. స్ట్రైక్‌రేట్ 204.22 ఉండటం విశేషం. జూలై 6 నుంచి 14 వరకు జింబాబ్వేలో భారత జట్టు పర్యటించనుంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 జూలై6న, రెండో టీ20 జూలై 7న, మూడో టీ20 జూలై 10న, నాలుగో టీ20 జూలై 13న, ఐదో టీ20 జూలై 14న జరగనుంది. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఎన్‌సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ ఈ జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఇప్పటికే భారత జట్టు జింబాబ్వేకు చేరుకుంది. వీవీఎస్ లక్ష్మణ్‌తో పాటు అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, రుతురాజ్ గైక్వాడ్, ఆవేష్ ఖాన్, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, తుషార్ దేశ్‌పాండే జింబాబ్వేకు చేరుకోగా.. అమెరికాలో ఉన్న శుభ్‌మన్ గిల్ అక్కడి నుంచే జట్టుతో కలవనున్నాడు.

జింబాబ్వేతో తొలి రెండు టీ 20లకు భారత జట్టు:

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్‌పాండే, సాయి సుదర్శన్, జితేశ్ శర్మ(కీపర్), హర్షిత్ రాణా.జింబాబ్వే పర్యటనకు ఎంపికైన భారత జట్టు:

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజూ శాంసన్(కీపర్), ధ్రువ్ జురెల్, శివమ్ దూబే, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్‌పాండే.

భారత్ వర్సెస్ జింబాబ్వే టీ20 సిరీస్ షెడ్యూల్:
తొలి టీ20: జూలై 6, హరారే స్పోర్ట్స్ క్లబ్
రెండో టీ20: జూలై 7, హరారే స్పోర్ట్స్ క్లబ్
మూడో టీ20: జూలై 10, హరారే స్పోర్ట్స్ క్లబ్
నాలుగో టీ20: జూలై 13, హరారే స్పోర్ట్స్ క్లబ్
ఐదో టీ20: జూలై 14, హరారే స్పోర్ట్స్ క్లబ్

ఈ సిరీస్‌కు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ అధికారిక బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహరిస్తోంది. సోనీ నెట్‌వర్క్‌కు సంబంధించిన సోనీ స్పోర్ట్స్ టెన్ 3(హిందీ), సోనీ స్పోర్ట్స్ టెన్ 4(తమిళం/తెలుగు), సోనీ స్పోర్ట్స్ టెన్ 5 ఛానెల్‌లో ఈ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. సోనీ నెట్‌వర్క్‌కు సంబంధించిన ఓటీటీ ప్లాట్ ఫామ్ సోనీ లివ్ యాప్‌లో కూడా ఈ మ్యాచ్‌లు రానున్నాయి. ఇన్నాళ్లు భారత మ్యాచ్‌లను జియో సినిమా, హాట్‌స్టార్‌లో ఫ్రీగా చూసిన జనాలు.. సోనిలివ్ యాప్‌లో చూడాలంటే మాత్రం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిందే. టీవీ ఛానెల్స్ కూడా సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఫ్రీగా చూడాలనుకుంటే మాత్రం జియోటీవీ యాప్ ద్వారా చూడవచ్చు. ఈ యాప్‌లో సోనీ టీవీ నెట్ వర్క్ ఛానెల్స్‌ను ఎంపిక చేసుకోని ప్రత్యక్ష మ్యాచ్‌లు చూడవచ్చు. ఇందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

## ప్లాస్టిక్ వద్దు బట్ట సంచులు ముద్దు ప్లాస్టిక్ నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం: ఎమ్మెల్యే



**ఓదెల/పెద్దపల్లి జూలై 03(అక్షరం న్యూస్) :** అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా,,ఓదెల మండలం, పెద్ద కొమిర గ్రామంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మ చారిఆధ్వర్యంలో ప్లాస్టిక్ సంచులు వద్దు -గుడ్డ సంచులు ముద్దు అంటూ , శాసనసభ్యులు విజయరమణారావు చేతులమీదుగా గుడ్డ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ నేత్ర అవయవ శరీర దానాలపై కృషి చేయడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకై గుడ్డ సంచులను పంపిణీ చేయడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కొత్తిరెడ్డి రాజిరెడ్డి డాక్టర్ వెంకటేశ్వర్లు క్యాత%శీ%.మల్లేశం,జీడి.నవీన్ బైరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**- ఎంపీపీ జక్కుల అనిత రమేష్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 03(అక్షరం న్యూస్):**కాలుష్య నివారణకు మొక్కలను పెంచడమే మార్గమని, వన మహోత్సవంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎంపీపీ జక్కుల అనిత రమేష్ అన్నారు. మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే లక్ష్యంగా భావించి, వాటిని సంరక్షించాలని తెలిపారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలంటే, ఇప్పటి నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఏపీవో కుమారస్వామి, పంచాయితీ కార్యదర్శి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## భావోద్వేగాల మధ్య టీచర్లకు వీడ్కోలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 03(అక్షరం న్యూస్):**(హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా టీచర్లుగా పనిచేస్తున్న జ్యోతి జవహర్, అనురాధ, అరుణ ఉపాధ్యాయుల బదిలీల నేపథ్యంలో వేరే ప్రాంతానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారికి బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలను విడిచి టీచర్లను వెళ్లొద్దంటూ విద్యార్థులు బోరున విలపించారు. వారిని ఓదార్చే క్రమంలో ఉపాధ్యాయులు కూడా కంటతడి పెట్టుకున్నారు. కాగా ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఉన్న ఆత్మీయతను నెమరు వేసుకున్నారు. అనంతరం బదిలీ అయిన టీచర్లను శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. బదిలీ అయిన టీచర్లు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరా, సుకన్య, జ్యోతి, నాగ లత, టి. ఇందిరా, అగ్ని జ్యోతి, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

## 40 సంవత్సరాల సర్వీసులో ఏ రిమార్కు లేదు

**-జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి**

**చొప్పదండి/ కరీంనగర్,జులై 03 (అక్షరం న్యూస్ ):** తన 40 సంవత్సరాల సర్వీసులో ఎటువంటి రిమార్కు లేదని,అటువంటి తనపై కొందరు నిరాధార ఆరోపణలు చేయడం బాధించిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను ఎస్సీ విద్యార్థుల అడ్మిషన్లు నిరాకరిస్తున్నట్లు చేసిన ఆరోపణలను ఖండించారు. ప్రవేశ పరీక్షలు నిర్వహించామని అనడం అవాస్తవమని అన్నారు. కొందరు తాను అంటే గిట్టని వ్యక్తులు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఒకరిద్దరు మండల స్థాయి ప్రజాప్రతినిధులు సత్యదూరమైన ఆరోపణలు చేశారని అన్నారు. 300 పైగా విద్యార్థులున్న ఈపాఠశాలలో తగినన్ని తరగతి గదులు లేవని,అయినప్పటికీ ఈ విద్యాసంవత్సరం 100 పైగా హాస్టల్ విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చామని, ఇంకనూ ఇస్తున్నామని తెలిపారు. పాఠశాలలో అటెండర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సొంత డబ్బులు వెచ్చిస్తూ పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో కొందరు ఆకతాయిలు రాత్రి వేళల్లో మద్యం సేవించి బాటిల్లు పగలగొడుతున్నారని, నల్లాలు దొంగిలిస్తున్నారని పేర్కొన్నారు. సమస్యలన్నీ ఎమ్మెల్యే దృష్టికి,డీఈవో దృష్టికి తీసుకుపోయానని ప్రజా ప్రతినిధులు పాఠశాల సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపాలని, తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.


## విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి 1రోజు వర్గ సమావేశం



**చొప్పదండి/ కరీంనగర్,జులై 03 (అక్షరం న్యూస్ ):** బుధవారం రోజున మాతృశక్తి, దుర్గవాహిని చొప్పదండి మండల శాఖ అద్వర్యంలో జరిగిన సమావేశంలో మహిళా హిందూ బంధువులు అందరు సత్సంగ్, పారాయణాలు, హనుమాన్ చాలీసా పారాయణాలు విస్తృతంగా మహిళలు, పిల్లలు, అందరు హిందూత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మహిళాలు ఆధిపరాశక్తులని,వారు తలుచుకుంటే ఎంత కటినమైన హిందూ సంస్కృత భావాలను ముందుకు తీసుకెళ్లగలరని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాతృశక్తి మండల శాఖ అద్యక్షులు దండె లావణ్య, సహ అద్యక్షులు దూస లావణ్య, దుర్గవాహిని అద్యక్షులు తుమ్మ స్వాతి వీఎచ్పీ మాతృశక్తి ప్రాంత అధ్యక్షులు పద్మశ్రీ , సహ అధ్యక్షులు శ్రీవాణి, ప్రాంత కార్యవర్గ సభ్యులు లక్ష్మి, వీఎచ్.పీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదిమూల విద్యాసాగర్, రుద్రోజు స్వరూప, వీఎచ్పీ మండల అద్యక్షులు పడకంటి కృష్ణ మాతృశక్తి జిల్లా సంయోజికలిశ్రీ రామోజు సంగీత తదితరులు పాల్గొన్నారు. ఈరోజు నూతనంగా మాతృశక్తి సత్సంగ్, దుర్గవాహిని సత్సంగ్ మండల శాఖ కమిటి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్య, నడిమెట్ల నీరజ, బ్రాహ్మణపెల్లి లత, పడకంటి సునిత, తుమ్మస్వాతి, బుసారపు లక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కమిటి వారు ప్రకటించారు.

# పెద్దమ్మ తల్లి ఆలయానికి కృషి చేస్తా..





**- బోనాల మహోత్సవంలో విజయరామరావు**

**ఓదెల/ పెద్దపల్లి జులై 03(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో ముదిరాజుల ఆరోగ్య దేవమైన పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవంలో పాల్గొని పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయానికి తమ వంతు తప్పకుండా కృషి చేస్తానని ఆలయ నిర్మాణంలో తమది ప్రత్యేకమైనటువంటి పాత్ర పోషిస్తానని అమ్మవారి దయవల్ల అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అదేవిధంగా వర్షాలు సమృద్ధిగా కురిచి పాడి పంటలు పండి ప్రజలంతా సుఖసంతోషంతో ఉండే విధంగా చూడాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దమ్మ తల్లి నిర్మాణానికి తమ వంతు సహాయం చేయాలని తప్పకుండా ఆలయ నిర్మాణంలో భాగస్వాములమై తల్లి దీవెనలతో ఆలయ నిర్మాణం చేపడతామని తప్పకుండా మీరు దానికి కొంత చేయూతనియాలని కోరారు ఈ సందర్భంగా తప్పకుండా నేను నా వంతు కృషి చేస్తానని ఆలయ నిర్మాణంలో ప్రత్యేకమైన చొరవ తీసుకుంటానని అన్నారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సింహారెడ్డి ముదిరాజ్ సంఘం నాయకులు రాకేష్ శ్రీనివాస్ మల్లయ్య రవి రమేష్ తో పాటు మాజీ ఎంపీటీసీ చెన్నవేన మండయ్య మాజీ సర్పంచ్ వెంకటస్వామి మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అంబాల కొమురయ్య ఆకుల మహేందర్ గోలి లింగారెడ్డి రాగిడి రవీందర్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరాజ్ సంఘం మహిళలు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**-బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్**



**చొప్పదండి/ కరీంనగర్, జులై 03 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపాలిటి పరిధిలో 33 కోట్ల తో ప్రభుత్వం చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులలు వెంటనే పూర్తి చేయాలని బీజేపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఎంపీటీసీలు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తోట కొటేష్, గొల్ల గట్టయ్య , నాయకులు రాజాన్నల రాజు పాల్గొన్నారు.

ఆనంతరం పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నికల ముందు అట్టహాసంగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి కొంతమేర పని పూర్తి చేసి దాదాపు పని నిలిచి పోయి మూడు నెలల సమయం గడిచి పోయిందని, ఈ సెంట్రల్ లైటింగ్ పనులు గత ప్రభుత్వం హయంలో రెండు సంవత్సరాల క్రితం మేర మొదలు పెట్టి మధ్యలోనే నిలిపి వేయడం వలన పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, బారీ వెహికిల్స్ వెళ్లలేక బండ్లపై వెళ్లే వారికి కూడా చాలా ఇబ్బందిగా మారి, ప్రమాదాలు కూడా జరగుతున్నవని., ఉన్న రోడ్డులో మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడం వలన పట్టణ ప్రజలు ఇబ్బంది పడి క్రాస్ చేసేటప్పుడు ప్రమాదాలకు గురి అవుతున్నారనీ. ఇలా చేయడం వలన రోడ్డు ఇరుకుగా మారిపోయిందని. రానున్న వర్షాకాలంలో కూడా రహదారి బురదమయంగా మారి వాహనాలు పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని, ప్రస్తుతం పనులు నిలిపివేయడంతో పట్టణ ప్రజలు వాపోతున్నారని అన్నారు. కావున వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి ప్రయణానికి అనుకూలంగా మార్చగలరని వెంటనే సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోతే రానున్న రోజుల్లో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, మంద శ్రీరామ్, గుండేటి శివకృష్ణ, తాడురి శివకృష్ణ, అనుకారీ సాయి కృష్ణ,వడ్లురి సుధాకర్, జిట్ట కుమార్, బోడిగే సురేష్, గుర్రం సమరసింహ రెడ్డి, దొంతిసరపు సంపత్,ఎలిగేటి వికాస్, గంగు సంపత్, ఎలిగేటి గంగారాం,స్వర్గం కళ్యాణ్, సాంబమూర్తి ,ఆదిత్య, శ్రీకాంత్, రాజు, పవన్ ,మహేష్, తాటిపల్లి సంతోష్,రాకేష్ పొన్నాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఓదెల/ పెద్దపల్లి జులై 0 3 (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలో వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గుంపుల గ్రామంలో ఆరు లక్షలతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం ఐదు లక్షలతో స్మశాన వాటిక నిర్మాణం అదేవిధంగా చానకొండ గ్రామంలో గతంలో చెరువు మత్తడి గుర్తు తెలియని వ్యక్తులు కంప్రెసర్ సహాయంతో మత్తడిని బ్లాస్టింగ్ చేయడం వలన మత్తడి చెరువులో నీళ్లు వృధా పోవడంతో దాని పునర్నిర్మాణం కోసం ఎస్సారెస్పీ నిధుల నుండి 1,50,000 రూపాయలతో మత్తడి పునర్నిర్మాణం పనులను ప్రారంభించారు అదేవిధంగా భీమరుపల్లి ఎస్సీ కాలనీలో సిడిపి నిధులు దాదాపు 5 లక్షలతో మినీ ఫంక్షన్ హాల్ కు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వానికి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోటే గ్రామాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని గత ప్రభుత్వం దోచుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి వైపుకు తీసుకుపోయి ప్రజల ఆకాంక్షను నెరవేర్చే పార్టీ అని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులు పండించిన వరి ధాన్యానికి ఎలాంటి కట్టింగ్ లేకుండా కొనడం జరిగిందని అదేవిధంగా పొత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు 25 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించుకోవడం జరిగిందని త్వరలోనే పనులు మొదలవుతాయని అన్నారు ఎన్నో సంవత్సరాల ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని అన్నారు అదేవిధంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి వారికి ఎలాంటి సహాయ సహకారాలను అయినా అందిస్తానని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చేసే పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఎస్సారెస్పీ ఏఈ బివిఎస్ రాజు పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ సమ్మిరెడ్డి నాయకులు మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అంబాల కొమురయ్య నాయకులు అంకం రమేష్ ఆకుల మహేందర్ బోడ కుంటి చిన్నస్వామి బొంగోని శ్రీనివాస్ రాగిడి రవీందర్ రెడ్డి తిప్పారం సంపతి బోడకుంట శంకర్ వంగ శ్రీనివాస్ సంతోష్ గడిగొప్పుల గోలి లింగారెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు పార్టీ నాయకులు తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 16 వేల పార్థీవ లింగాలను తయారు చేసిన మహిళలు





**- కాశీలో కోరి పార్థివ శివలింగార్చన లక్ష బిల్వర్చాన కోసం**

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జులై3(అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండల ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళలు బుధవారం 16 వేల పార్థివ లింగాల ను తయారు చేసి ఆధ్యాత్మిక భక్తి శ్రద్ధలతో పలువురికి ఆదర్శంగా నిలిచారు లోక కళ్యాణార్థం సేవా సమితి వారణాసి కాశీ క్షేత్రంలో సద్గురువులు శ్రీ సాంబ సదాశివ మహదేవ సద్గురువులు డాక్టర్ బ్రహ్మశ్రీ సామవేద షణ్ముఖ శర్మ శుభ ఆశీస్సులతో పరమ పావని శ్రీ కాశి అవిముక్త మహా క్షేత్రం పవిత్ర గంగానది ఒడ్డున కేదార్ కండమునందు ముముక్షు భవన్ ప్రాంగణంలో శ్రీ కాశీ విశ్వనాథుని కృపకు కార్తీక మాసం నందు శుక్లపక్షంలో నవాహ్నికముగా సమన్వయ సరస్వతి వాగ్దేవి వరపుత్ర శ్రీ కాశీ క్షేత్ర వైభవ ప్రవచన యజ్ఞము శివ పద గానోత్చవం కోటి పార్టీవ శివ లింగార్చన స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక మాసం శుద్ధ తదియ సోమవారం నుండి బుధవారం వరకు శుభ సందర్భం నిత్యాగ్ని హవన వైదిక కార్యక్రమాలు పేద పండితులు విజయవాడ బ్రహ్మశ్రీ శ్రీ చోడవరపు శివశర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ మహాగణపతి కాలభైరవ,రుద్ర,చండీ,వారహి,శ్రీవిద్య ,28 నక్షత్ర ఆదిత్యాది నవగ్రహ హవనములు ప్రతినిత్యం లక్ష బిల్వర్చనలు నిర్వహించబడునని దేవి ఉపాసకులు శ్రీమతి నిట్టల కిరణ్మయి గారిచే సమూహిక కుంకుమార్చనలు గో కల్యాణము ధాత్రి నారాయణ కళ్యాణోత్సవం వివిధ దేవత కళ్యాణ మహోత్సవములు నిర్వహించబడునని కాశీలోని దేవాలయ వేద పండిత అర్చకులకు సాధువులు వేద విద్యార్థులకు సన్మానములు చేయబడునని భక్తులందరికీ అన్న సమారాధన తీర్థ ప్రసాదం వితరణ చేయడం జరుగుతుందనిమండల ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు తెలిపారు,

# పదవీకి విరమణ ఉంటుంది తప్ప.. ప్రజా సేవకు కాదు





**- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్.**
**- ముసిన మండల పరిషత్ సభ్యుల పదవీకాలం**
**- బాగోద్వేగాల మధ్య ఆత్మీయ వీడుకోలు**
**- రాజకీయ అనుభవం లేకున్నా రాణించానన్న ఎంపీపీ కొత్త వినత శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్/ చిగురుమామిడి /జులై 0 3 అక్షరం న్యూస్:** పదవికి విరమణ ఉంటుంది తప్ప... ప్రజా సేవకు విరమణ ఉండదని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం చిగురుమామిడి మండల పరిషత్ సభ్యుల, మరియు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలన ఉగాది పచ్చడిలా కొంతతీయగా, మరికొంత చేదుగా ఉండవచ్చని, మండలాన్ని అభివృద్ధి చేయడానికి అందరూ ఓ కుటుంబంలో పనిచేశారని అన్నారు. ఐదు సంవత్సరాలు ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు సేవలు అందించిన ఎంపీటీసీలకు, మరియు జెడ్పిటిసి నీ మంత్రి అభినందించారు. మరియు చిగురుమామిడి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. విద్య, వైద్యం అత్యంత ప్రాధాన్యం ఇస్తానని, పాఠశాలలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా అధికారులకు తెలియజేశారు. మండలంలో అధికారుల పనితీరుపై, ఆయా శాఖల అధికారుల పై ప్రశ్నల వర్షం కురిపించారు. సుందరగిరి గ్రామం నుండి ఇందుర్తి వరకు రోడ్డు పనులు జాప్యం చేస్తున్న, కాంట్రాక్టర్, మరియు ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలని సభలో మంత్రి రెవిన్యూ డివిజనల్ అధికారికి హుకుం జారీ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పోతుంటే అవకాశాలు కూడా అలాగే వస్తాయని, పదవి లో ఉన్న లేకున్నా, ఎవరైనా సరే సమస్యను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు. అంతకుముందు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన భారత జాతీయ చిహ్నాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ కొత్త వినత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ గికురూ రవీందర్, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఎంపీటీసీ లు అందే స్వప్న, కోమటిరెడ్డి చంద్రకళ, మంకు స్వప్న, పెసరు జమున, పుత్తూరు సంధ్య, మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, ఏలేటి రవీందర్ రెడ్డి, లను మంత్రి శాలువా కప్పి సన్మానించారు.

**బాగోద్వేగానికి గురైన ఎంపీపీబీ కొత్త వినత శ్రీనివాస్ రెడ్డి**

ఆత్మీయ వీడుకోలు సందర్భంగా ఎంపీపీ కొత్త వినత శ్రీనివాస్ రెడ్డి బాగోద్వేగానికి గురయ్యారు. తాను ఒక గృహిణిగా ఉండి, ఎలాంటి రాజకీయ అనుభవం లేకుండా ఎంపీపీ పదవి చేపట్టి, తన భర్త కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహంతో, మండల అభివృద్ధి కి కృషి చేశానని, అధికారులను, ప్రజా ప్రతినిధులను, సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని అన్నారు. తనకు సహకరించిన మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా ఎంపీపీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, తహసిల్దార్ ఇప్ప నరేందర్, ఎంపీడీవో మధుసూదన్, సూపర్డెంట్ ఖాజా మైనుద్దీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకి విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలపైన చర్యలు తీసుకోవాలి

**-ప్రయివేట్ పాఠశాల ల్లో పార్య పుస్తకాలు, బుక్స్ అమ్ముతున్న**
**-పాఠశాల లపై చర్యలు తీసుకోవాలి**
**-ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్**

**చొప్పదండి /కరీంనగర్,జులై 03 (అక్షరం న్యూస్ ):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకి విరుద్ధంగా పార్య పుస్తకాలు అమ్ముతున్న పాఠశాల బుక్స్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో, మదర్ థెరిసా పాఠశాలలో, గీత విద్యాలయం పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల కి విరుద్ధంగా పార్యపుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫామ్ లు అమ్మినందుకు మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా వాటిని సీజ్ చేసి ఎంఈవో కార్యాలయకి తరలించారు. అలాగే ఈ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తు లాభర్జనే ద్వేయంగా దోచుకుంటున్న పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ పాఠశాలల యొక్క గుర్తింపు రద్దు చేసి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కోరినారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా విద్యా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరుగుతుంది. లేని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున




ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ విష్ణు, జిల్లా ఎస్.డీఎఫ్ కన్వీనర్ రాజు,నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్, నాయకులు వెంకటేష్,అజయ్,శ్రీనివాస్,మహేష్, శ్రీహరి, మణికంఠ, ఆదర్శ్, అభినయ్,తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ వైరా లింక్ కెనాల్ పనులు

**- వేగవంతం కోసం మంత్రి తుమ్మల కీలక సంప్రదింపులు...**
**- గ్యాస్ పైప్ లైన్ క్రాసింగ్**
**- చైనా సాంకేతిక నిపుణుల వీసాల కోసం**
**- అధికారులకు వివరించిన మంత్రి తుమ్మల...**

**ఖమ్మం/తల్లాడ జూలై 3 (అక్షరంన్యూస్):** లింక్ కెనాల్ కు గుజరాత్ గ్యాస్ పైప్ లైన్ క్రాసింగ్ పై తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి కి మంత్రి తుమ్మల వివరాలు అందించగా, గుజరాత్ చీఫ్ సెక్రటరీ తో ఫోన్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడి గ్యాస్ పైప్ లైన్ క్రాసింగ్ కు అనుమతి కోసం తాడేపల్లిగూడెం లో గల పైఫ్ లైన్ జీఎం కు ఆదేశాలు ఇవ్వాలని కోరిన సీఎస్ శాంతి కుమారి. ఏపీ సీ.ఎస్ కు పైప్ లైన్ క్రాసింగ్ పనులు సమస్యలపై ఫోన్ లో మాట్లాడిన మంత్రి తుమ్మల. సీతారామ ప్రాజెక్టు నందు 3 పంపుహౌస్ లు నిర్మాణములు పూర్తి అయినవి. అందులో బి.జి కొత్తూరువద్ద గల మొదటి పంపుహౌస్ నందు మోటార్ ట్రయల్ రన్, ది: 27.06.2024 నాడు జరిగి విజయవంతమైనది. వి.కె. రామవరం వద్ద గల 2వ పంపుహౌస్ లోని పంపును జూలై 15వ తారీఖున మరియు కమలాపురం వద్ద గల 3వ పంపుహౌస్ లోని పంపులను జూలై 20వ తారీఖున ట్రయల్ రన్ చేయుటకు ప్రణాళిక ప్రకారము పనులు జరుగుచున్నవి. సీతారామ ప్రాజెక్టు మెయిన్ కాలువ పనులు మొత్తము జూలై 30వ తారిఖునకు పూర్తి చేసి ఏన్కూర్ కెనాల్(18%వా%) ద్వార సాగు నీరు సరఫరా చేయుటకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుచున్నవి. ఏన్కూర్ కెనాల్ (18%వా% డిస్ట్రిబ్యూటరి) మొత్తము 8.6 %ఎవ% పొడవు ఉన్నది. ఇది సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ కి.మీ 100.225 వద్ద



ప్రారంభమగును. నాగార్జున సాగర్ ఎడమ కాలువ (21%ర్% యం.బి.సి) కి.మీ 52.299 వద్ద కలుస్తుంది. దీనిలో మొత్తము 16-సి.యం మరియు సి.డి కట్టడములు ఉన్నవి. అందులో 07 కట్టడాలు పూర్తి కావచ్చుచున్నవి. మిగిలిన కట్టడాలను కూడా జూలై నెల చివరికు పూర్తిచేయు విధముగా పనులు జరుగుచున్నవి. 18%వా% డిస్ట్రిబ్యూటరి కెనాల్ కి.మీ.5.300 వద్ద %+×ు% వారి గ్యాస్ పైపులైను కాలువను దాటుచున్నది. %+×ు% గ్యాస్ పైపులైను క్రాసింగ్ పనులు త్వరిత గతిని పూర్తి చేయుటకు గాను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తో మరియు ఆంధ్రప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీలతో సంప్రదించి త్వరతగతిన పనులు పుర్తి చేయవలసినదిగా కోరియున్నారు ....లిఫ్ట్ మోటార్ల సాంకేతిక నిపుణులు చైనా దేశం నుంచి రావాల్సి ఉండగా వీసా సమస్యల పై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా కు వివరించగా వెంటనే విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధులు తో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ....సీతారామ ప్రాజెక్ట్ లో వైరా లింక్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పట్టుదలగా ఉండగా గ్యాస్ పైప్ లైన్ క్రాసింగ్ అనుమతులు..లిఫ్ట్ మోటార్ల ఎక్స్‌పర్ట్స్ చైనా నుంచి రప్పించే కీలక విషయాలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఫాలో ఆప్ చేశారు. ఆగస్ట్ నాటికి వైరా లింక్ కెనాల్ పనులు పూర్తి చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లింక్ కెనాల్ ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.. .....నీటి పారుదల శాఖ సలహాదారు గా ఉన్న కే.పెంటారెడ్డి పదవీ కాలం పొడిగించాలని ,లిఫ్ట్ ఇరిగేషన్ లో నిష్ణాతుడైన పెంటారెడ్డి సేవలు వినియోగించుకోవాలని,పంప్ హౌస్ పనులు కుంటుపడకుండా ఆయన పదవీ కాలం పొడిగించాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ..కారదర్శి రాహుల్ బొజ్జా కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేయగా తక్షణమే పెంటారెడ్డి పదవీ కాలం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు..

# మడేల్ కు ఘనంగా బోనాలు సమర్పించిన రజకులు

**ఓదెల/ పెద్దపల్లి జూలై 03 (అక్షరం న్యూస్):** ఓదెలలో ఘనంగా మడలేశ్వరుని బోనాలు సమర్పించిన రజకులు ఓదెల మండల కేంద్రంలో రజకుల ఆరాధ్య దైవమైన మడలేశ్వరుని కి ప్రతి సంవత్సరం రజకులు ఆరుద్ర కార్తెలో రజకుల ఇష్ట దైవమైన మండలేశ్వరునికి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం బుధవారం మడలేశ్వరునికి రజకుల ఇంటింటి నుండి బోనాల ను ఎత్తుకొని ఆలయానికి చేరుకొని పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు ముఖ్య అతిథిగా వచ్చిన నాయకులను సంఘం అధ్యక్షులు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు మేద్చల్మల చంద్రయ్య అదేవిధంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మడలేశ్వరునికి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని పిల్ల పాపలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా పండి అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారందరికీ మడలేశ్వర స్వామి అండదండలు ఉండాలని కోరుకుంటూ అదేవిధంగా ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు సంఘం సభ్యులకు మహిళలకు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడాకుంట లక్ష్మి చిన్న స్వామి, ఆలయ కమిటీ డైరెక్టర్ డాక్టర్ సతీష్ సంగం గౌరవ అధ్యక్షులు మడికొండ వీరయ్య సంగం అధ్యక్షులు మేద్చల్మల చంద్రయ్య ఉపాధ్యక్షులు రామడుగు వెంకటేష్ సంఘం పెద్దమనుషులు రామడుగు రాములు చాతల్ల రామస్వామి చాతల్ల సమ్మయ్య రామడుగు చంద్రయ్య సంగం సభ్యులు రామడుగు కృష్ణ



రామడుగు బుచ్చయ్య రామడుగు మల్లయ్య రామడుగు బుచ్చయ్య చాతల్ల శ్రీనివాస్ మడికొండ సదానందం కొత్తపల్లి రాజేశం రామడుగు మొండి పైడిపల్లి రమేష్ శాతర్ల రవి, శాతల్ల హరీష్ శాతల్ల విష్ణు శాతల్ల కుమార్ రామడుగు శ్రీనివాస్ శాతల్ల కుమారస్వామి శ్రీనివాస్ వెంకటేష్ శ్రావణ్ రామ్ సురేష్ అవినాష్ మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రాజీయే రాజమార్గం...




**మెదక్ బ్యూరో, నర్సాపూర్ , జులై 03((అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ లో భాగంగా నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో లోక్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటు చేసి, సీసీ నెంబర్: 4297/2022, అండర్ సెక్షన్ 498 (ఏ) గల కేసులో, భార్యాభర్తలు కుటుంబ సభ్యులు తరచూ గొడవలు పడుతూ కేసులు నమోదై కోర్టు చుట్టూ తిరుగుతూ మా ఇరువురి భార్యాభర్తల విలువైన సమయం వృధాకావడంతో కోపతాపాలతో మేము పట్టింపులకు పోయి ఇబ్బందులు పడుతున్నామని, దయచేసి అమ్మ కోర్టులో మాపై ఉన్నటువంటి కేసులను తొలగించి మా కుటుంబాలను కాపాడాలని కోరుకోవడంతో, లిగౌరవ న్యాయమూర్తి కే. అనిత జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ కేసును పరిశీలన చేసి మాట్లాడుతూ కుటుంబ తగాదాలు కక్ష సాధింపుల తో పట్టింపులకు పోకుండా సామరస్యంగా ప్రేమానురాగాలతో సమస్యను పరిష్కరించుకోవాలన్నారులి వీరి ఇరువురి కేసులను పరిశీలన చేసి ఇరువురి సమ్మతి మేరకు కోర్టులో ఉన్నటువంటి కేసును రాజీ కుదుర్చుకున్నందున అట్టి కేసును మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో జాతీయలో లోక్ అదాలత్ ద్వారా 498 (ఏ) ఐ.పి.సి కేసును, పి.ఎల్. సి కేసులో ఉన్నటువంటి ఫిర్యాదును కూడా తొలగించడం జరిగింది. అనంతరం కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా మా కేసును పరిష్కరించినందుకు సంతోషపడుతున్న మన్నారు. ఈ కార్యక్రమంలో బి. స్వరూప రాణి, లీగల్ సర్వీస్ న్యాయవాది, లీగల్ సర్వీస్ సిబ్బంది కోర్ట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది..

## యువతను చైతన్య పరచడమే ఆయన లక్ష్యం

**- ఘనంగా ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు**



**చొప్పదండి /కరీంనగర్,జులై 03 (అక్షరం న్యూస్ ):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో యువతను ఐక్యం చేస్తూ నిరంతర పోరాటంలో విద్యార్థులను, యువతను ఏకం చేసి తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల తో పాటు పట్టణ ప్రాంతాలలో యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాడని చొప్పదండి నియోజకవర్గం పలు యువజన సంఘాల నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చొప్పదండి నియోజకవర్గ కేంద్రము అయిన చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున యువత రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లను పంచిపెట్టారు అనంతరం యువజన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతకు ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకునే గుణం ఉన్న ఏనుగు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, బత్తిని సంపత్, చొప్పదండి మున్సిపాలిటీ కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, నలుమాచు జ్యోతిబిరామకృష్ణ, మహేశుని సంధ్యబిమల్లేశం, కొత్తూరి స్వతంత్ర భారతిబినరేష్, కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, యువజన సంఘాల నాయకులు బంధారపు అజయ్ కుమార్, మణి శంకర్ రెడ్డి, నరేష్ రావణ్, మావురపు మహేష్, పోరండ్ల నితీష్, కస్తూరి శ్రీధర్, పెద్దెల్లి అనిల్, చింటూ, మహేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఎస్సై జి అశోక్ రెడ్డి**



**ఓదెల/ పెద్దపల్లి జులై 03(అక్షరం న్యూస్) :** బుధవారం ఓదెల గ్రామంలో పొత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి చేతన మరియు ఏసీబీ కృష్ణ యాదవ్ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పర్యవేక్షణలో గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నేపథ్యంలో మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు పాల్పడితే చట్ట పరమైన శిక్షలు తప్పవని జీవిత ఖైదు అవసరమైతే ఉరి శిక్ష కూడా వేయబడతాదని అన్నారు యువకులు చెడు అమూహాలకు అలవాటు పడి తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలని అదేవిధంగా యువత చెడు మార్గంలో నడవకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని పిల్లలపై ఏమాత్రం అనుమానం వచ్చిన వారి పట్ల కఠినంగా ప్రవర్తించాలని అన్నారు గ్రామాలలో ఎవరైనా తెల్వని వ్యక్తులు వచ్చిన నేరస్తులకు పునరావాసం కల్పించిన చట్ట చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు అదేవిధంగా ఎలాంటి అనుమానం వచ్చిన 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

## ప్రజా సేవనే పరమౌవదిగా అబివృద్ధి

**-ఎంపిపి చిలుక రవీందర్**



**చొప్పదండి/ కరీంనగర్, జులై 03 (అక్షరం న్యూస్ ):** ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రజాసేవ నే పరమౌవదిగా పనిచేయటం జరిగిందని చొప్పదండి ఏంపిపి చిలుక రవీందర్ అన్నారు. బుదవారం తన ఐదేళ్ల పదవికాలం ముగిసిన సంధర్భంగా స్థానిక విలేఖర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని వారు ఇచ్చిన అవకాశాన్ని వారిసేవకు పరిపూర్ణంగా వినియేగించటం సంతృప్తి నిచ్చిందిన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఏలాంటి అవినీతి లేకుండా చేయటం జరిగిందని చెప్పారు. ఎంపీటీసీ లు,సర్పంచ్ లు అన్ని శాఖల అధికారులు సహాయక సహాకారం మరువలేనిది అన్నారు. ముఖ్యంగా ఎంపిటిసి సభ్యులతో సమన్వయం తో పనిచేశామని ఐదేళ్ల లో అవిశ్వాసం లేకుండా వారి విశ్వాసం చూరగోనడం సంతోషకరమన్నారు. రూ1.10కోట్లనిదులతో రైతువేదికలు, 90లక్షల నిధులతో స్పింకర్లు, హార్టికల్చర్ ఆద్వర్యంలో 30లక్షలు, వైద్య ఆరోగ్య శాఖ,భవన నిర్మాణాలకు 60లక్షలు, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 18.20కోట్ల నిధులతో అబివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ శాఖ ద్వారా రూ15కోట్లునిదులు మిషన్ బాగిరథ కింద రూ10కోట్ల నిధులతో అబివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు విద్యా శాఖ ద్వారారూ 2కోట్లు, వివిధ శాఖల ద్వారా మరో రూ15కోట్ల నిధులతో పనులు చేశామన్నారు ఎంతో మంది కి కోత్తగా పించన్లు ఇప్పించడం జరిగిందన్నారు. మండల అబివృద్ధి కి సహకరించిన అదికారులు ప్రజాప్రతినిధులు, ప్రాత్రికేయమిత్రులు, శ్రేయాబిలాషులు ప్రజలుప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తేలియజేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609